డివిజన్ అభివృద్ధికి నిధుల మంజూరుకు కమిషనర్‌కు వినతి

రామచంద్రాపురం, అక్టోబరు 19, ప్రభాతవార్త:
రామచంద్రాపురం డివిజన్‌లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని కార్పోరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ శనివారం గచ్చిబౌలిలోని జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డికి అధికారులతో కలసి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ పుష్పనగేష్ మాట్లాడుతూ రామచంద్రాపురంలో కరెంటు సమస్య తీవ్రంగా ఉందని, సబ్ స్టేషన్ నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయని, అయితే సబ్ స్టేషన్ నిర్మాణానికి ప్రభుత్వ స్థలం కేటాయించాలని కమీషనర్‌కు వినతి చేశామన్నారు. విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోయి స్థలం కేటాయింపుకు చర్యలు తీసుకుంటామని కమీషనర్ హామి చేసినట్లు కార్పోరేటర్ వివరించారు. దివాసి న్ అంధాకారంలో మగ్గుతోందని, అసాంఘీక కార్యక్రమాలు చోటు చేసుకుంటున్నాయని, అందుకు వీధి లైట్‌ల కొరత తీర్చాలని, డివిజన్‌లో సిసి రోడ్డుల కొరకు నిధులు మంజూరు చేయాలని వినతి చేసినట్లు కార్పోరేటర్ పుష్పనగేష్ పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యుత్ ఏడి నాగరాజ్, ఎఈ సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

-పిహెచ్‌సి తనిఖీలో కలెక్టర్ రాహుల్ రాజ్

అల్లాదుర్గం, అక్టోబరు 19, ప్రభాతవార్త: ప్రభుత్వ ఆసుపత్రులకు చేరుకున్న రోగులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. శనివారం మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేసి ఆసుపత్రిలోని రికార్డులను పరిశీలించారు. ఆసుపత్రి లోని రక్త పరీక్షల గది, మందులు అందచేసే గది, ఇన్ పేషంట్ వార్డు, బెడ్స్,టాయిలెట్స్, వాక్సినే షన్‌లను ప్రత్యేకంగా పరిశీలించారు. ఆసుపత్రికి నిత్యం ఎంత మంది రోగులు వచ్చి చికిత్సలు చేయించుకుంటున్నట్లు ఆరా తీశారు. అక్టోబరు మాసంలో డెలివీరల టార్గెట్ ఎంత అని, ఇప్పటి వరకు ఎన్ని డెలివరిలు చేశారని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తూ ఉండాలని సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు.

హత్నూరలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక పర్యటన

హత్నూరలోని ఐటిఐలో వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ క్రాంతి వల్లూరి

హత్నూర అక్టోబరు 19,ప్రభాతవార్త:
జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి శనివారం హత్నూర మండలంలో అకస్మిక పర్యటన చేశారు.హత్నూరలోని ఆర్ఐటిఐ,గురుకుల పాఠశాల,కస్తూర్బ పాఠశాల, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,తహసిల్దార్ కార్యాలయంను తనిఖీ చేశారు.హత్నూరలోని ఆర్ఐటిఐలో నూతనంగా చేపడుతున్న నిర్మాణ పనులను పరిశీలించారు.వివిధ ట్రేడ్‌లలో శిక్షణపొందుతున్న విధ్యార్థులతో మాట్లాడారు.ఇక్కడ కొన్నిసౌకర్యాలు కల్పించాలని విధ్యార్థులు, ఉపాధ్యాయులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.విధ్యార్థుల శిక్షణకు అవస రమైన సౌకర్యాలు కల్పిస్తామని కలెక్టర్ వారికి హామీ ఇచ్చారు. ఎటిసికి సంబందించిన వివరాలను కూడ ఆడిగి తెలుసుకున్నారు.కస్తూర్బాపాఠశాలను తనిఖీనిర్వహించి విధ్యార్థినిలకు అందుతున్న భోజనసదుపాయాలు,ఇతర సౌకర్యాల గురించి అడిగితెలుసుకున్నారు.ప్రాథమిక ఆరోగ్యకేంద్రంను పరిశీలించి,ప్రజలకు అందుతున్న వైధ్యసేవల గురించి తెలుసుకున్నారు. గురుకుల పాఠశాలను సందర్శించి పాఠశాలలోని విధ్యార్థులకు అందిస్తున్న భోజన సదుపయాల గురించి పరిశీలించారు.మెను ప్రకారం విధ్యార్థులు బోజన సదుపాయాలు కల్పించాలని ప్రిన్సిపల్‌ను కలెక్టర్ ఆదేశించారు.తహసిల్దార్ కార్యలయాన్ని సందర్శించిన కలెక్టర్ కార్యలయంలో పలు రికారుడ్లను పరిశీలించారు,ధరణి,ఎల్ఆర్ఎస్ దకఖాస్థులను సకాలంలో పరిశీలించి పరిష్కరించాలని తహసిల్దార్‌ను ఆదేశించారు. శిథిలావస్థకు చేరిన భవన స్థితులను తహసిల్దార్ ఫర్వీన్‌శేఖ్, కలెక్టర్ క్రాంతి వల్లూరికి వివరించారు. ఈసందర్భంగా హత్నూర తహసిల్దార్ ఫర్వీన్‌శేక్, ఆర్ఐటిఐ ప్రిన్సిపల్ సుబ్బ లక్ష్మిలు కలెక్టర్ క్రాంతి వల్లూరికి పుష్మగుచ్చం అందజేసి, శాలువతో సన్మానించారు.కలెక్టర్ క్రాంతి వల్లూరి వెంట హత్నూర తహసిల్దార్ ఫర్వీన్‌శేక్,ఎంపిడిఓ శంకర్ తదితరులు ఉన్నారు.

అయిల్‌ఫామ్ సాగులో జిల్లాను అగ్రస్థానంలో నిలపాలి

- జిల్లా కలెక్టర్ మను చౌదరి

నంగునూర్, అక్టోబర్ 19, ప్రభాతవార్త :
అయిల్‌ఫామ్ సాగులో జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అన్నారు. మండల పరిధిలోని నర్మెట గ్రామంలో నిర్మాణంలో ఉన్న అయిల్ ఫాం కర్మాగార ఆవరణలో జిల్లా ఉద్యానవనశాఖ, జిల్లా వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సిద్దిపేట నియోజకవర్గ స్థాయి అయిల్ ఫాం రైతుల అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. నర్మెటలో రూ.300 కోట్లతో అయిల్ ఫాం కర్మాగారం నిర్మాణం జరుగుతుందన్నారు. అయిల్ ఫాం ఈజీఎస్ మెంటెనెన్స్ డబ్బులను వెంటనే అందించేందుకు కృషి చేస్తామన్నారు. రైతుల కోరిక మేరకు సోలార్ ఫినిషింగ్ ఎక్కడైతే అవసరమో ప్రభుత్వానికి నివేదిక అందిస్తామన్నారు.అయిల్ ఫాం అధికారలు అయిల్ ఫాంపై శిక్షణ ఇప్పించి అయిల్ ఫాం రైతులు అయిల్ ఫాంమై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఇతర దేశాల నుంచి భారత దేశం 80 వేల కోట్ల అయిల్‌తో పాటు ఇతర వస్తువులను దిగుమతి చేసుకోవడం జరుగుతుందన్నారు. అంతర్ పంటలకు సబ్సిడి అందించేందుకు కృషిచేస్తామన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఉద్యాన వశాఖ అధికారి సువర్ణ, వ్యవసాయ అధికారి రాధిక,తో పాటు శాస్త్రవేత్తలు,

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

మాజీ ప్రజాప్రతినిధులు రాగుల సారయ్య,జాప శ్రీకాంత్‌రెడ్డి,సోమిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్లు మహిపాల్‌రెడ్డి, కోల రమేష్‌గౌడ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.కాగా అవగాహన సదస్సు సందర్భంగా కొద్ది సేపు బిఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణుల మధ్య వాగ్వివాదం జరిగింది.

నిరుద్యోగులను మోసం చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదే

సిఎం రేవంత్‌రెడ్డి అసత్య ఆరోపణలు మానుకోవాలి

పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అత్తు


విలేకరులతో మాట్లాడుతున్న పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అత్తు

సిద్దిపేట రూరల్, అక్టోబర్ 19, ప్రభాతవార్త :
గత 10 యేండ్లలో కెసిఆర్ ప్రభుత్వ పాలనలో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేసిన ఘనత గత బిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు) అన్నారు.సిద్దిపేట పట్టణంలో శనివారం ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వకుండా మోసం చేశారని తెలిపారు. విద్యార్థులు అష్టకష్టాలు పడి చదివితే పేపర్లు లేకీజీలు చేసి మోసం చేసిన ఘనత కూడా గత బిఆర్ఎస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ నోటిఫికేషన్ల విడుద చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చితీరుతుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం 10 యేండ్లలో చేయని పనులు కాంగ్రెస్ ప్రభుత్వం 10 నెలలో చేస్తుంటే చూస్తూ ఓర్వలేకపోతుందన్నారు. సిఎం రేవంత్‌రెడ్డిపై అసత్యపు ఆరోపణలు చేయడం మానుకోవాలన్నారు. సమావేశంలో మధు, గయాజుద్దీన్, నవాజ్, మహేష్, ఫయాజ్, అనిల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

మాకు ఈ ప్రధానోపాధ్యాయుడు వద్దు

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఈవో పుష్పవేణి

చిన్నశంకరంపేట,అక్టోబర్ 19,ప్రభాతవార్త:
విద్యార్థులను భావితభారత పౌరులుగా మార్చే గొప్ప వృత్తి ఉపాధ్యాయ వృత్తి. అలాంటి వృత్తి పట్ల నిర్లక్ష్యం వహిస్తే విద్యార్థుల భవిష్యత్తు ఎలా ముందుకెళ్తుంది. పిల్లలు తప్పు చేస్తే సరిదిద్దాల్సింది పోయి వారి పట్ల అమానుషంగా ప్రవర్తిస్తున్నాడు ఓ ఉపాధ్యాయుడు. మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండలం గజగట్లపల్లి గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గాలయ్య బదిలిపై ఇటీవల వచ్చాడు. వచ్చిన నాటి నుండి పిల్లలను మాటలతో హింస్తున్నాడని, మూత్రశాలకు వెళ్లినా కూడ తిట్టేవాడని పిల్లలు వాపోయారు. సార్ రోజూ తిడుతున్నాడు నాన్న ఒకసారి వచ్చి అడుగండి అంటూ పిల్లలు తల్లితండ్రులకు తెలుపడంతో శనివారం పిల్లల తల్లితండ్రులు, కటుంబ సభ్యులు,గ్రామస్తులు వచ్చి ప్రధానోపాధ్యాయుడు గాలయ్యను నిలదీశారు. పాఠశాలకు వెళ్లాలంటే పిల్లలు భయపడుతున్నారని తల్లితండ్రులు వాపోయారు. జిల్లా విద్యాధికారి రాధకిషన్,మండల విద్యాధికారి పుష్పవేణిలకు చరవాణి ద్వారా విషయాన్ని వారి దృష్టికి తిసుకెళ్లారు. మండల విద్యాధికారి పుష్పవేణి పాఠశాలకు వెళ్లి విద్యార్థులతో,తల్లితండ్రులతో మాట్లాడి జరిగిన విషయాన్ని తెలుసుకున్నాడు. విచారణ జరిపి ప్రధానోపాధ్యాయుడు గాలయ్యపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. పిల్లలు ఎవరూ భయపడోద్దని మీరు బాగా చదువుకోవాలని, పాఠశాలలో ఎవైన సమస్యలుంటే తన దృష్టికి తిసుకురావాలని చెప్పారు.

మార్కెట్ కాంప్లెక్స్ దుకాణాలను తెరిపించాలి

-మున్సిపల్ కార్యాలయంలో బిఆర్ఎస్ నేతల వినతి

జహీరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త:
పట్టణంలోని జాతీయ రహదారిపై 11 కోట్లతో నిర్మించిన వెజ్ అండ్ నాల్ వెజ్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కాంప్లెక్స్‌ను వెంటనే తెరిపించాలని డిమాండ్ చేస్తూ శనివారం బిఆర్ఎస్ నేతలు మున్సిపల్ కార్యాలయంలో వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ మార్కెట్ కాంప్లెక్స్‌ను 2022లో అప్పటి జిల్లా మంత్రి తన్నీరు హరీష్‌రావు ప్రారంభించారని, 2023లో దుకాణాలను అద్దె కొరకు వేలం వేసి డిపాజిట్లు సేకరించి 57 దుకాణాలను కేటాయించాల్సి ఉండగా నాటి నుంచి నేటి వరకు దుకాణాలను వ్యాపారులకు కేటాయించిన పాపాన పోలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఒక్కో వ్యాపారి నుంచి 2లక్షల 50వేల రూపాయలను సేకరించిన మున్సిపల్ అధికారులు దుకాణాలను కేటా యించడంలో నిర్లక్ష్యం ఎందుకు అని మున్సిపల్ అధికారులను ప్రశ్నించారు. గత ఫిబ్రవరి మాసంలో మున్సిపల్ సమీక్ష సమావేశానికి హాజరైన రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహా దుకాణాలు తెరిపిం చేందుకు కాంట్రాక్టర్‌కు త్వరలోనే డబ్బులు చెల్లిస్తామని చేసిన హామి మేరకు కాంట్రాక్టర్ పలు దుకా ణాల తాళాలను జిల్లా కలెక్టర్‌కు సమక్షంలో అందచేసినట్లు గుర్తు చేశారు. లక్షలు వెచ్చింది దుకాణాలు నిర్మించినా వ్యాపారులు రోడ్డుపైనే వ్యాపారం చేసుకోవాల్సిన దుస్థితి దాపురించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దుకాణాలను వెంటనే తెరిపించేందుకు అధికారులు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, మాజీ కౌన్సిలర్ నామా రవికిరణ్, తంజీమ్, యాకూబ్, అబ్దుల్లా, బండి మోహన్, శివప్ప, శ్రీకాంత్, మంజుల పాల్గొన్నారు.

మున్సిపల్ అధికారికి వినతి పత్రం అందచేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

ప్రజల గుమ్మం వద్దకు న్యాయ సేవను తీసుకెళ్లాలి

-మెదక్ జిల్లా న్యాయస్థానాల పనితీరు భేష్

-హైకోర్టు న్యాయమూర్తి విజయసేన్ రెడ్డి

సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 19 ప్రభాతవార్త:
ప్రజల గుమ్మం వద్దకు న్యాయ సేవను తీసుకెళ్లాలని హైకోర్టు న్యాయమూర్తి విజయసేన్ రెడ్డి అన్నారు. శనివారం మెదక్ జిల్లా లోని అల్లాదుర్గం మండల కేంద్రంలో నూతన సివిల్ కోర్టు ప్రారంభోత్సవానికి మెదక్ జిల్లా జడ్జి లక్ష్మీ శారద, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ ఉదయ్ కుమార్, సీనియర్ సివిల్ జడ్జి జితేందర్, బార్ అసోసియేషన్ సభ్యులతో కలిసి ముఖ్య అతిథిగా విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తి విజయసేన్ రెడ్డికి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి వేదమంత్రాలతో ఆశీర్వదించారు. కోర్టు కాంప్లెక్స్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. అనంతరం శిలా ఫలకం ఆవిష్కరించారు. కోర్టు కాంప్లెక్స్‌లో అర్చకులు నిర్వహించిన పూజా కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి పాల్గొన్నారు. అనంతరం రీటా లాల్‌చంద్ న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించారు. అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వదించారు. నూతన కోర్టు కాంప్లెక్స్‌లో హైకోర్టు న్యాయమూర్తి విజయసేన్ రెడ్డి ఆధ్వర్యంలో రీటా లాల్‌చందర్ న్యాయమూర్తిగా కోర్టు నిర్వహించారు. తదుపరి మెదక్ జిల్లా జడ్జి లక్ష్మీ శారద, సీనియర్ సివిల్ జడ్జి జితేందర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని హైకోర్టు జడ్జి విజయసేన్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన గావించి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు, ఈ ప్రాంత వాసులకు సత్వర న్యాయం అందించే దిశగా న్యాయస్థానం ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ ప్రాంత వాసులకు

అల్లాదుర్గంలో నూతన సివిల్ కోర్టును ప్రారంభిస్తున్న హైకోర్టు న్యాయమూర్తి విజయసేన్ రెడ్డి

శుభదినమైన రోజు అని అన్నారు. జీవితంలో పైకి రావాలంటే కక్షలతో రగలిపోకుండా ప్రజలు ప్రశాంతమైన వాతావరణం అలవర్చుకోవాలని హితవు పలికారు. మెదక్ జిల్లా శంకరంపేట మండలం మా నాయనమ్మ, తాతయ్యలు ఈ ప్రాంత వాసులే అని, నేను ఈ ప్రాంత వాసినే అని, మెదక్ జిల్లా అనుబంధం చాలా గొప్పదని గర్వంగా చెప్పారు. నూతన సీవిల్ కోర్టును ప్రారంభించుకోవడం వల్ల రేగోడ్, శంకరంపేట, అల్లాదుర్గ్ ఈ ప్రాంత వాసులకు, పేద ప్రజలకు తస్వర న్యాయం దొరుకుతుందని అన్నారు. కొత్త చట్టాలు రావడం ప్రజలకు చాలా మంచిదని వివరించారు. సుప్రీం కోర్టు జడ్జిమెంట్ ప్రకారం మెయింటెన్స్, కేసులు త్వరగా పరిష్కారం చేయాలని, చైల్డ్ కస్టడీ, విడాకులు, క్రిమినల్ సంబంధించిన కేసులు ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలన్నారు. ఈ రోజు చాలా సంతోషకరమైన రోజు అని, నా జీవితంలో మరిచిపోని రోజుగా గుర్తుంటుదని అన్నారు. మార్పుతోనే సమాజం ముందుకు పోతుందని, చట్టాలు పటిష్టంగా అమలు చేయడం జరుగుతుందని, సీవిల్ కేసులు పరిష్కరించే విషయంలో లాయర్లు నిర్భయంగా చట్టంలోని నిబంధనల మేరకు చర్యలు చేపట్టాలన్నారు. వివిదాలు ఎక్కడో ఒక చోట జరుగుతూనే ఉంటాయని, తద్వారా కేసులు నమోదు అయినప్పుడు లాయర్లు ఉంటారని, పరిష్కారానికి కోర్టులు కూడా ఉంటాయన్నారు. జిల్లాలో లీగల్ సర్వీస్ అథారిటీ విజయపథంలో ముందుకు పోతుందని తెలిపారు. అనంతరం మెదక్, నర్సాపూర్, జోగిపేట్, సంగారెడ్డి, నారాయణేడ్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెమెంటోలు శాలువాలతో హైకోర్టు జడ్జి విజయసేన్ రెడ్డి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జూనియర్ సివిల్ జడ్జి రీటా లాల్ చందర్, నర్సాపూర్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి అనిత, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సుభాష్ గౌడ్, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ శ్రీపతి రావు, న్యాయవాధులు ప్రతాప్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, బాలయ్య, శ్రీనివాస్ గౌడ్, ప్రశాంత్, చిరంజీవి,రవిగౌడ్, జిల్లా పాలనా యంత్రాంగం,బార్ అసోసియయేషన్ ప్రతినిధులు, పోలీస్, రెవెన్యూ,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

స్వామి వారిని దర్శించుకున్న న్యాయమూర్తి

కొమురవెల్లి,అక్టోబర్ 19,ప్రభాతవార్త :
మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామిని సిద్దిపేట సెకండ్ క్లాస్ న్యాయమూర్తి కాంతారావు శనివారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించార. కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు,న ప్రధాన అర్చకులు మల్లికార్జున్, ఆలల సిబ్బది తదితరులు పాల్గొన్నారు.ఫొటో/సిద్దిపేట-1 : స్వామి వారిని దర్శించుకుంటున్న న్యాయమూర్తి

సిఎం సహాయ నిధి చెక్కు అందజేత

కొమురవెల్లి, అక్టోబర్ 19,ప్రభాతవార్త :
మండల పరిధిలోని రాంసాగర్ గ్రామానికి చెందిన గంగుల బాలయ్యకు ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.18 వేల సిఎం సహాయ నిధి చెక్కును శనివారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏర్పుల మహేష్ అందజేశారు. చెక్కును వెంటనే ఖాతాలో జమ చేసుకోవాలని సూచించారు. సిఎం సహాయ నిధి చెక్కు మంజూరు సహకరించిన మాజీ మంత్రి హరీష్‌రావు.జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నీరటి నర్సింహులు, పాకనాటి బాలు,దాసరి శేఖర్, చింత నాగమల్లు, దాసరి శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

వ్యభిచార గృహ నిర్వాహకుల అరెస్ట్

మాట్లాడుతున్న డీఎస్పీ రవీందర్‌రెడ్డి

పటాన్‌ఛెరు,అక్టోబర్ 19,ప్రభాతవార్త: వ్యభిచార గృహం నిర్వహిస్తున్న ముగ్గురిని అరెస్ట్ చేసిన రిమాండ్‌కు పంపినట్లు పటాన్‌చెరు డీఎస్పి రవీందర్‌రెడ్డి తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ..హరినాధపురం,నెల్లూరు టౌన్,ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పొలం రెడ్డి సాయి క్రిష్ణారెడ్డి, మేకల నాగేశ్వర్‌రావు అనే వ్యక్తులు చిట్కుల్ గ్రామానికి గత రెండు సంవత్సరాల క్రితం వచ్చి వెస్ట్ బెంగాల్‌కు చెందిన మున్నా అనే వ్యక్తి ద్వారా యుక్త వయస్సులో ఉన్న అమ్మాయిలను పిలిపించి అమీన్ పూర్, చిట్కుల్ ఏరియాలో ఇల్లు అద్దెకు తిసుకొని ఇంటికి విటులను పిలిపించి వారి దగ్గర రూ.1000 రుపాయలను తిసుకొని మున్న అనే వ్యక్తికి రూ.600 ఇచ్చి, మిగాత రూ.400లను వీరిద్దరు తీసుకొని అమ్మాయిలతో వ్యభిచారం చేయించేవారని పటాన్‌చెరు డీఎస్పీ రవీందర్‌రెడ్డి తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు గత జులై నెల 22వ తేదిన వ్యభిచార గృహంపై దాడులు నిర్వహించగా సాయి క్రిష్ణారెడ్డి అనే వ్యక్తి వెనుక డోర్ నుండి పారిపోయినట్లు పోలీసులు తెలిపారు. అప్పుడు దొరికిన అమ్మాయిలను కోర్టులో హజరుపర్చగా కోర్టు ఉత్తర్వుల ప్రకారం రిహాబిలిటేషన్ సెంటర్, హైదరబాద్‌లో అడ్మిషన్ చేసినట్లు తెలిపారు. నమ్మకమైన సమాచారం మేరకు శుక్రవారం నాడు చిట్కుల్ గ్రామంలో వ్యభిచార గృహం నిర్వహిస్తున్నట్లు సమాచారం రావడంతో డీఎస్పీ అనుమతితో ఆ ఇంటిపై దాడులు నిర్వహించగా వెస్ట్ బెంగాల్‌కు చెందిన యువతి,వ్యభిచార నిర్వాహకులైన పోలంరెడ్డి సాయిక్రిష్ణారెడ్డి, సాయిరెడ్డి,మేకల నాగేశ్వరరావులు అదుపులోకి తిసుకని విచారించగా, వ్యభిచారం నిర్వహిస్తు న్నట్లు ఒప్పుకోవడంతో వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు వారు తెలిపారు. ఈ కేసును చేదించడానికి కృషి చేసిన పటాన్‌చేరు ఎస్ఐ ప్రవీణ్‌రెడ్డి, పోలీస్ సిబ్బందిని డీఎస్పి ప్రవీణ్‌రెడ్డి అభినందించారు.

రైతు వ్యతిరేకి రేవంత్ ప్రభుత్వం

-వానాకాలం పంటకు రైతు భరోసా లేదట

-మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, మాజీ ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్

గజ్వేల్, అక్టోబరు 19 (ప్రభాతవార్త):
వానాకాలం పంటలకు రైతు భరోసా వేయడం సాధ్యం కాదని సాక్షాత్తు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు వ్యాఖ్యలకు నిరసనగా శనివారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గజ్వేల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్‌లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి పది నెలలు గడిచిపోతున్నా ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన ఏ ఒక్క పథకాన్ని సరైన రీతిలో అమలు చేయడంలేదన్నారు. రైతులను అప్పుల ఊబిలో నుంచి బయటకు తీసుకువచ్చి రాజును చేయాలనే సంకల్పంతో గత ప్రభుత్వం ప్రతి రైతుకు రైతుబంధు పథకాన్ని అమలు చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పేరుతో ఎకరాకు రూ.15వేలు ఇస్తామని చెప్పి మాట తప్పిందన్నారు. డిసెంబర్ 9వ తేదీన అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు భరోసా అమలు చేస్తామని దొంగ మాటలు చెప్పి కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కిందన్నారు. రైతులు పండిస్తున్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి తీరా పంట పండాక సన్న వడ్లకే ఇస్తామని మాట మార్చారన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దిగజార్చి ఒకవైపు అప్పుల ఊబిలోకి నెట్టి మరో పక్క మూసీ సుందరీకరణ పేరుతో వేల కోట్ల ప్రజా ధనాన్ని లూటీ చేసే ఆలోచన చేస్తుందన్నారు. మూసీ సుందరీకరణకు లక్షా 50వేల కోట్లు ప్రభుత్వం ఎక్కడి నుండి తెస్తుందని ప్రశ్నించారు. వెంటనే వానాకాలం రైతు భరోసాను రైతుల ఖాతాల్లో

విలేకరులతో మాట్లాడుతున్న మాదాసు శ్రీనివాస్

జమ చేయాలని లేనిపక్షంలో రైతులందరినీ ఏకంచేసి పెద్దఎత్తున పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్న విషయం తెలుసుకున్న గజ్వేల్ సిఐ సైదా సిబ్బందితో కలిసి బిఆర్ఎస్ పార్టీ నాయకులను అదుపులోకి తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకటేశ్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ జకియొద్దీన్, ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, మాజీ ఎంపిటిసి పంగ మల్లేశం, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బెండె మధు, కృష్ణాగౌడ్, నాయకులు బయ్యారం శ్రీనివాస్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, బొగ్గుల చందు, గుంటుకు రాజు, రఘుపతిరెడ్డి, బయ్యారం ఎల్లయ్య, కనకయ్య, రమేష్, అహ్మద్, ఉమర్, సంతోష్‌రెడ్డి, బీరప్ప, కల్యాణ్‌కార్ శ్రీనివాస్, నరేష్, హనుమంతరెడ్డి, మురళి, మాధవరెడ్డి, అమర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల దృష్టి మరల్చేందుకే హైడ్రా డ్రామా : సిపిఎం

జహీరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త: పరిష్కారానికి నోచుకోని సమస్యలతో అవస్థలు పడుతున్న రాష్ట్ర ప్రజల దృష్టిని మరల్చేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా పేరిట హైడ్రామా నడుపుతోందని సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ వీరయ్య, చుక్క రాములు ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం పట్టణంలోని శెట్కార్ ఫంక్షన్ హాల్‌లో సిపిఎం జిల్లా 3వ మహాసభలు ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా మహాసభలకు ముఖ్య అతిథులుగా హాజరైన వీరయ్య, చుక్క రాములులు మాట్లాడుతూ పోటీ పరీక్షలు రాయాల్సిన మేధావులు, చదువుకోవాల్సిన గురుకుల విద్యార్థులు ప్రభుత్వం అనుసరించే విధానాలతో రోడ్డు ఎక్కాల్సిన దుస్థితి నెలకొందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు రైతు బంధు, రైత భరోసా రాక, రణమాపీ పూర్తిగా అమలు కాక రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని గుర్త

పబ్‌లలో "గలీజ్" దందా ..!

-కోరుకున్న సౌకర్యాలు.. అడ్డగోలు రేట్లు
-కస్టమర్లను ఆకర్షించేందుకు చట్టవ్యతిరేక పనులు
-పలు పబ్‌లలో అమ్మాయిలకు ఉచిత ప్రవేశం
-మందుబాబులతో కట్టించే బిల్లు ఆధారంగా కమిషన్లు
-తాజాగా బయటపడ్డ టాస్‌పబ్ "అశ్లీల నృత్యాలు"
-పోలీసుల అదుపులో 142 మంది యువతీ యువకులు

హైదరాబాద్, అక్టోబరు 19, ప్రభాతవార్త: నగరంలో పబ్బు..గబ్బు సంస్కృతి రోజురోజుకి పెరిగిపోతూనే ఉంది. ధనార్జనే ధ్యేయంగా నిబంధనలు తుంగలో తొక్కి ఇష్టారాజ్యంగా పబ్‌లను నిర్వహిసు ్తన్నారు. వీకెండ్ వచ్చిందంటే చాలు నగరంలోని ఖరీదైన ప్రాంతాలుగా గుర్తింపు పొందిన జూబ్లీహిల్స్,బంజారాహిల్స్,పంజాగుట్ట,బేగంపేట్, గచ్చిబౌలి ప్రాంతాల్లో పదుల సంఖ్యలో జనాలు గుమిగూడటమే కాకుండా, పబ్ పరిసర ప్రాంతాలు పూర్తిగా రద్దీగా మారిపోతుంటాయి. పబ్‌లముందు అంతా ఇంత ఉండదు. పబ్‌లకు వచ్చేకస్టమర్లకు నిర్వాహకులు అన్ని సర్వీసులు అందిస్తున్నారు. కస్టమర్లు కోరుకుందే తడువుగా వారికి ప్రత్యేక గదులు కేటాయించడంతో పాటు హుక్కా, నుండి మొదలు, డ్రగ్స్ వరకు అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నారు.అడపాదడపా దాడులు నిర్వహించే ఎక్సైజ్ అధికారులు నోటీసుల ఇచ్చి సరిపెట్టుకుంటున్నారు. ఒక మాఫియాలా తయారైన పబ్ నిర్వాహకులు, నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు. పబ్‌ను నిర్వహించాలంటే పలు నిబంధనలు ఖచ్చితంగా పాటించాల్సి ఉంటుంది. అందులో పోలీస్, ఎక్సైజ్ నిబంధనలు పాటించకపోతే అంతే సంగతులు. ఇది అందరికీ తెలిసిన విషయమే అయినప్పటికీ నిబంధనలను తమకు పట్టవన్నట్టుగా నిర్వాహకులు వ్యవహరిస్తున్నారు. ప్రధానంగా మైనర్లను అనుమతి నుండి మొదలు కొని తెల్లవారే వరకు పబ్‌లను నిర్వహిస్తున్నారు. అంతేకాదు సరఫరా చేసే మద్యానికి ఎలాంటి నిర్ణయించిన ధరల పట్టిక లేకుండా ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారు. ఇక ప్రేమ జంటలకు ప్రత్యేక గదులు ఏర్పాటు చేస్తూ వారికి పూర్తి స్వేచ్ఛను కల్పిస్తున్నారు.

పోలీసుల అదుపులో 142 మంది..

యువతను గబ్బు పట్టిస్తున్న పబ్బులు కస్టమర్లను ఆకర్షించేందుకు అక్రమార్గాలు అనుసరిస్తున్నాయి. యువతలో అసభ్యకరమైన డ్యాన్సులు వేయిస్తూ తమ పబ్బుకు ఒకసారి వచ్చినవారిని మళ్ళీ వచ్చేలా చేస్తున్నాయి. ఈనేపథ్యంలో బంజారాహిల్స్‌లోని ఓపబ్‌పై పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. రోడ్‌నెంబర్ 4లోని టాస్‌పబ్‌లో తనిఖీలు చేయగా నిబంధనలకు విరుద్ధంగా నిర్వాహకులు యువతులతో అసభ్యకర నృత్యాలు చేయిస్తున్నట్లు గుర్తించారు. దీంతో 100మంది పురుషులు, 42మంది యువతులను అదుపులోకి తీసుకుని విచారణ నిమిత్తం పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

యువతులకు ఫ్రీఎంట్రీ...

పబ్‌లలో కసమర్లను ఆకర్షించేందుకు ఫ్యాన్సీ డ్రెస్ వేసుకున్న యువతులకు కొన్నిపబ్‌లు ఫ్రీఎంట్రీ ఇస్తున్నాయి. పబ్‌లకు వచ్చే కష్టమర్ల నుంచి దండుకోవడానికి ఇదోప్రయత్నమని తెలుస్తుంది. ఆయువతకుల ద్వారా యువకులకు గాలం వేసి.. యువతులు చేసే ఖర్చును కూడా యువకుల నుంచి వసూలు చేస్తున్నారు. దీనికోసం ప్రత్యేకంగా యువతులకు ఆఫర్లు ప్రకటించడంతోపాటు యువకులతో డ్యాన్సులు చేస్తే వసూలు చేసే ఫీజులో వాటా ఇస్తున్నారు. దీంతో పబ్‌లకు ఏకాంతంగా వచ్చే యువతుల సంఖ్యకూడా పెరుగుతోందని సమాచారం. ఇక్కడి నుంచి చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరిగేందుకు ఆస్కారమేర్పడుతోందని మరోవాదన. తాగిన మైకంలో యువతీయువలకు విచ్చలవిడిగా ప్రవర్తిచడంమే కాకుండా,హద్దు మీరుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొంతమంది పబ్ యజమానులు యువతులను ట్రాప్‌చేసి వ్యభిచారం వైపు మళ్ళిస్తున్నారని..దానికోసం అధిక మొత్తంలో కష్టమర్లనుచి డబ్బులు వసూలు చేస్తూ దందా కొనసాగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

ఆప్రాంతాల్లోనే ఎక్కువ..

నగరంలోని జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌లతో పాటు పంజాగుట్ట ప్రాంతాల్లో 45వరకు పబ్‌లు ఉన్నాయి. ఒక్కజూబ్లీ హిల్స్‌లోనే 30పబ్బులు నడుస్తున్నాయి. వీటిపై ఇప్పటికే అనేక ఉల్లంఘన కేసులు నమోదయ్యాయంటే పరిస్థితి ఏరీతితో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఖరీదైన పబ్బుగా పేరొందినవాటి నుండి మామూలు పబ్‌లపైన దాదాపు పదుల సంఖ్యలో కేసులు నమోదయ్యాయి. మైనర్లను అనుమతించటం, అర్ధరాత్రి వరకు పబ్‌లు తెరిచిఉంచడం, హుక్కాతో పాటు, డ్రగ్స్ సరఫరా చేసినందుకుగాను వీటిపై కేసులు నమోదయ్యాయి. అయినా పబ్‌నిర్వాహకులు మాత్రం తమను ఎవరూ ఏమి చేయలేరన్న చందంగా వ్యవహరిస్తున్నారు. అయితేపబ్‌ల అడ్డగోలు బాగోతంపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు ఏమాత్రం ముందుకు రావడంలేదు. కేవలం మీడియాలో వచ్చిన కథనాలతో పాటు ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్న సమయంలో మాత్రమే తూతూమంత్రంగా చర్యలు తీసుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. నోటీసులు ఇవ్వడం ఆతర్వాత ఉల్లంఘించిన మేరకు 15రోజుల నుండి మొదలు ఆరు నెలల వరకు పబ్‌ల లైసెన్స్‌రద్దుచేసే అధికారం ఆబ్కారీ అధికారులకు ఉంటుంది. కానీ ఎలాంటి కఠిన చర్యలు తీసుకోకుండా వెనకుడగు వేస్తున్నారు. పబ్‌లపై చర ్యలు తీసుకునే సదరు అధికా రులపై రాజకీయ నేతల ఒత్తిడి కూడా పెరిగి పోతుందని తెలుస్తోంది.

విద్యార్థులపై లాఠీచార్జి నిరంకుశ పాలనకు నిదర్శనం

టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు సాయిబాబా

ముషీరాబాద్, అక్టోబర్ 19, ప్రభాతవార్త: శాంతి యుతంగా నిరసన తెలుపుతున్న గ్రూప్స్ అభ్యర్థులపై లాఠీ చార్జి చేయటం కాంగ్రెస్ నిరంకుశ పాలనకు నిదర్శనమని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా ఆరోపించారు. శనివారం లోయర్‌ట్యాంక్ బండ్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎంతోమంది నిరుద్యోగ యువత బలైన విషయం అందరికీ తెలిసిన విషయమే, మళ్లీ సాధించుకున్న తెలంగాణలో కూడా ఈ విధంగా పోలీసులు లాఠీచార్జి చేయటం దౌర్భాగ్యమైన చర్య అని మండిపడ్డారు. ఎన్నికలకు ముందు రాహుల్‌గాంధీ నిరుద్యోగులను పరామర్శించి, కాంగ్రెస్ పాలన వచ్చిన వెంటనే నిరుద్యోగులకు న్యాయం చేస్తామని ఇచ్చిన హామీ కేవలం రాజకీయ స్వప్రయోజనాల కోసమేనా అని ప్రశ్నించారు. సమస్యను పరిష్కరించకుండా పోలీసులతో అణచిఎ యటం సరికాదని అన్నారు. నిరుద్యోగ యువత ఆగ్రహావేశాలు చల్లారాలంటే ప్రభుత్వం మొండి పట్టుపట్టకుండా విద్యార్థులతో సామరస్యంగా మాట్లాడి సమస్య పరిష్కారం కోసం పాటుపడాలని సూచించారు. గ్రూప్ 1 అభ్యర్థుల సమస్య వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఆలయాల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి : సిఐ కరుణాకర్ రెడ్డి

కంటోన్మెంట్,అక్టోబర్ 19 ప్రభాతవార్త: లాలాగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా దేవాలయాల నిర్వాహకులతో ఎప్పటికప్పుడు సమావేశం నిర్వహించి శాంతి భద్రతలపై ప్రత్యేక చొరవ తీసుకుంటున్న లాలాగూడ సిఐ కర్నాకర్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని, నార్త్‌లాలాగూడ శ్రీ వీరహన్ మాన్ దేవాలయం పౌండర్, కాంగ్రెస్ ఓబిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆలయ నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేసి సీసీ కెమరాలను ఏర్పాటు చేసుకోవాలని, అనుమానస్పదంగా ఉండే వ్యక్తులు అలయాల చుట్టు ప్రక్కల సంచరిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సిఐ తెలిపా రు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్ యాదవ్, రాజు, నర్సింగ్ యాదవ్, రాము తదితరులు పాల్గొన్నారు.

తూకం..మోసం

-నిండా మునుగుతున్న వినియోగదారులు
-సాధారణ కాంటా, ఎలక్ట్రానిక్ మెషిన్లలోనూ చేతివాటం
-వీధి వ్యాపారాల నుంచి మాంసం,చేపల మార్కెట్ల వరకు మోసాలు

హైదరాబాద్, అక్టోబరు 19 ప్రభాతవార్త ఉప్పల్‌కు చెందిన బుర్రా వెంకటేశ్వర్లు సమీపంలోని ఓ కిరాణాషాపునకు వెళ్లి కిలో కంది పప్పు, అరకిలో చింతపండు, లీటర్ వంట నూనె ప్యాకెట్ కొనుగోలు చేశాడు. కంది పప్పు, చింతపండును ఎలక్ట్రానిక్ వెయింగ్ మెషిన్‌పై తూచి ఇవ్వడంతో కరెక్టుగానే ఉంటుందని భావించాడు. ఇంటికొచ్చాక అనుమానం రావడంతో తూకం వేసి చూశాడు. కందిపప్పు 950 గ్రాములు,చింతపండు 450 గ్రాములే ఉండడంతో అవాక్కయ్యాడు. ఇక ప్యాకింగ్ చేసిన లీటర్ నూనె ప్యాకెట్ కూడా 870 మిల్లీలీటర్లే ఉండడంతో మోసపోయానని గ్రహించాడు. ఇలా ఒక బుర్రా వెంకటేశ్వర్లనే కాదు..ఎంతో మంది నగరవాసులు దోపిడికి గురవుతున్నారు. నగరంలో చిన్న కిరాణషాపు నుంచి సూపర్‌మార్కెట్ల వరకు తూకంలో చేతివాటం ప్రదర్శిస్తుండడంతో వినియోగదారులు మోసపోతున్నారు. బియ్యం, ఉప్పు, పప్పు, కూరగాయలు, పండ్లు, మాంసం..ఇలా ఏది కొనుగోలు చేసినా కిలోకు 900-950 గ్రాములే వస్తోంది. ఇక లీటర్లలో కొనుగోలు చేసి వస్తువులైతే లీటర్‌కు 800-850 మిల్లీలీటర్లే వస్తున్నాయి. సాధారణ కాంటాతో పాటు ఎలక్ట్రానిక్ మెషిన్లలో సెట్టింగ్‌లు చేస్తూ వ్యాపారులు ఈ మోసాలకు పాల్పడుతున్నారు. చట్టాల్లోని లొసుగులే ఆసరాగా దోపిడీ చేస్తూ తప్పించుకుంటున్నారు. వీటన్నింటినీ అరికట్టాల్సిన తూనికలు, కొలతల శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారు. గ్రేటర్‌లో పెద్ద, చిన్నా చితకా వ్యాపార సంస్థలన్నీ కలిపి సుమారు 4లక్షలకు పైగానే ఉంటాయి. వీటిలో ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి, మోసాలను అరికట్టాల్సిన బాధ్యత తూనికలు, కొలతల శాఖ అధికారులపై ఉంది. అయితే వారు నామమాత్రంగా తనిఖీలు నిర్వహిస్తూ జరిమానాలు వేస్తున్నారు. తూకాల్లో మోసం, నిబంధనల ఉల్లంఘనలపై అధికారులు మొదటిసారి జరిమానా విధిస్తారు. అదే తప్పు తిరిగి చేస్తే కేసు నమోదు చేసి కోర్టుకు సిఫార్సు చేస్తారు. కోర్టు జరిమానాతో పాటు జైలు శిక్ష విధించే అవకాశం ఉంది. అయితే కోర్టు జైలు శిక్ష విధించిన కేసులు పెద్దగా లేనట్లు తెలుస్తోంది. తక్కువ తూకం వేస్తే తూనికలు, కొలతల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ 2009 యాక్ట్ సెక్షన్ 30 ప్రకారం కనీసం రూ.1000 నుంచి రూ.10వేల వరకు జరిమానా విధిస్తారు. ప్యాకేజీ కమోడిటీ యాక్ట 30 ప్రకారం నిబంధనలు ఉల్లంఘించే వారికి రూ.2వేల నుంచి రూ.25వేల వరకు జరిమానా వేస్తారు. ఎలక్ట్రానిక్ వెయింగ్ మెషిన్‌లో మొత్తం నాలుగు ఆప్షన్లు ఉంటాయి. ఇందులో ఒకదాని సహాయంతో వ్యాపారులు మోసాలకు పాల్పడుతున్నారు. కిలోకు 50-100 గ్రాములు తక్కువగా ఉండేలా సెట్ చేస్తున్నారు. అప్పుడు ఆ ఆప్షన్ నొక్కి మెషిన్‌పై 900-950 గ్రాముల బరువు ఉంచితే అది 1000గ్రాములు (కిలో)గా డిస్‌ప్లే అవుతుంది.అంటే కిలోకు 50 నుండి 150 గ్రాముల వరకు చేతివాటం ప్రదర్శిస్తున్నారు. మెషిన్‌లోని మరో ఆప్షన్‌ను నొక్కితే తూకం సక్రమంగా వస్తుంది. అధికారులు తనిఖీలకు వచ్చినప్పుడు సరైనా ఆప్షన్‌తో తూకం వేస్తూ వ్యాపారులు బోల్తా కొట్టిస్తున్నారు. ఇలాంటి సంఘటనలు బయటపడిన సందర్భాలు కూడా ఉన్నాయి. మార్కెట్‌లో లభించే వివిధ బ్రాండ్ల నూనె ప్యాకెట్లు కూడా నిర్దేశించిన బరువు కంటే తక్కువగా ఉంటున్నాయి. లీటర్ ప్యాకేజీడ్ నూనె నిబంధనల ప్రకారం ప్యాకెట్‌లో 910 మిల్లీలీటర్లు ఉండాలి. కానీ కొన్ని ప్యాకేజీడ్‌లో 800-850 గ్రాములు మించడం లేదు. ఇక ఐదు లీటర్ల ప్యాకేజీడ్ బాటిల్‌లో 200-280 గ్రాములు, 15 లీటర్ల ప్యాకేజీడ్ బాటిల్‌లో 250-300 మిల్లీలీటర్లు తక్కువగా ఉంటోందని వినియోగదారులు పేర్కొంటున్నారు. తక్కువ తూకం గల ప్యాకింగ్‌లు సైతం తూనికలు, కొలతల శాఖ దాడుల్లో బయట పడడమే ఇందుకు నిదర్శనం నగరంలోని పెద్ద పెద్ద దుకాణాల్లో మినహా మిగతా వాటిలో సాధారణంగా 24 క్యారెట్ల కంటే తక్కువ నాణ్యత కలిగిన బంగారాన్నే విక్రయిస్తుంటారు. వజ్రాల నగ కేవలం 18 క్యారెట్ల బంగారంతో మాత్రమే ఉంటుంది. కొందరు వ్యాపారులు 18 క్యారెట్ల ఆభరణాన్ని వినియోగదారులకు విక్రయించి 22 క్యారెట్లకు బిల్లు వసూలు చేస్తున్నారు. 22 క్యారెట్లు, 18 క్యారెట్ల ఆభరణానికి మధ్య గ్రాముకు కనీసం రూ.500 నుంచి రూ.700 వరకు తేడా ఉంటుంది. ఈ లెక్కల కనీసం 10 గ్రాములకు రూ.5వేల నుంచి రూ.7వేల వరకు నష్టం తప్ప దు. బంగారం తూచే ఎలక్ట్రానిక్ కాంటాల వెనుక త్రాసును నియంత్రించే వీల్స్ బేరింగ్‌లను మార్పు చేసే అవకాశం ఉంటుంది. బంగారం నాణ్యతను తెలిపే మెషిన్ లేకపోవడంతో వినియోగదారులు మోసాలకు గురవుతున్నారు.

అది పులికాదు.. అడవిపిల్లే...

శేరిలింగంపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త

మియాపూర్‌లో మెట్రోస్టేషన్ సమీపంలో చిరుత కలకలం సుఖాంతమైంది. అది పులికాదు.. అడవిపల్లి అంటూ ఆటవిశాఖ అధికారులు తేల్చేశారు. చిరుతను పోలిన జంతువు మియాపూర్‌లోలో కనిపించటం సంచలనంగా మారిన విషయం విదితమే. మెట్రోస్టేషన్ సమీపంలో చిరుత సంచారం అంటూ ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అటుగా వెళ్తున్న చిరుతను పోలిన జంతువు వీడియోను రికార్డు చేసిన యువకులు దానిన సోషల్ మీడియాలో షేర్ చేయటంతో వైరల్‌గా మారింది. దీంతో రంగంలోనికి దిగిన అటవీశాఖ అదికారులు అనుమానాస్పదంగా తిరుగుతున్న జంతువు సంచారంపై కీలక సమాచారం ఇచ్చారు. నగరం మద్యలో చిరుత సంచారం వ్తా తెలిసి సమీప కాలనీల ప్రజలు భయాందోళనలకు గురయ్యారు వెంటనే రంగంలోనికి దిగిన పోలీసులు, అటవీ శాఖ అధికారులు ఆ ప్రాంతాన్ని సందర్శించారు. స్థానికులను అప్రమత్తం చేశారు. ఒంటరిగా రాత్రి సమయంలో బయట తిరుగవద్దని పోలీసులు సూచించారు. అనంతరం వీడియోలో కనిపించిన జంతువు ఆనవాళ్లపై అధికారులు ఆరా తీశారు. ఫారెస్ట్ అధికారుల విచారణలో చివరకు అది చిరుత కాదని తేలింది. అక్కడ అడవిపిల్లి సంచరించిందని, దాన్ని చిరుతగా భావించి కొందరు వీడియో తీసినట్లు అధికారులు గుర్తించారు. ఆ వీడియోలోని జంతువు కదలికలను బట్టి, వాటి అడుగులను బట్టి అది అడవి పిల్లిగా నిర్ధారించారు. సమీప కాలనీల ప్రజలు భయపడ్డాల్సిన పనిలేదని, చిరుత సంచరించేందుకు మియాపూర్‌లో అనువైన ప్రదేశం లేదని అటవి శాఖ అధికారులు ప్రకటన వెల్లడించటంతో సమీపంలోని కాలనీల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

అది చిరుతకాదు : డీఎఫ్ఓ విజయానందరావు

మియాపూర్ మెట్రోస్టేషన్ సమీపంలో కనిపించింది చిరుత కాదని శంషాబాద్ డీఎఫ్ఓ విజయానందరావు తేల్చిచెప్పారు అది అడవిపులి మాత్రమేనని ఆయన వెల్లడించారు.ఆ ప్రాంతాలను పరిశీలించినప్పుడు కాలి ముద్రలు 3.5 సెంటీమీటర్లు మాత్రమే ఉందని చెప్పారు.చిరుతపులి ముద్రలయితే కనీసం 7సెంటీమీటర్లు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.సెల్‌ఫోన్‌లో జూమ్‌చేసి వీడియో తీయటం వల్ల అది చిరుత పులి లాగా కనిపించిందని ఆయన తెలిపారు.ప్రజలు భయపడాల్సిన పనిలేదని పేర్కొన్నారు.

సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల పేరుతో మోసం

నకిలీ ఆఫర్ లెటర్‌లతో బురిడీ...

పంజగుట్ట, అక్టోబర్ 19 (ప్రభాతవార్త):

నగరంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల పేరుతో యువతను మోసం చేస్తున్న భార్యాభర్తలపై జూబ్లీహిల్స్ పోలీసులు కేసునమోదు చేశారు. వివరాల ప్రకారం..ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ పలువురి వద్దనుండి 26 లక్షల రూపాయలు వసూలు చేశారు. ఆ తర్వాత ఉద్యోగాలు ఇప్పించకపోవడంతో మోసపోయామని గ్రహించిన వారు పోలీసులను ఆశ్రయించారు. జూబ్లీహిల్స్ ప్రవంతినగర్‌లో నివశించే వాసు టీసీఎస్‌లో ఉద్యోగి.ఆయనకు అదేసంస్థలో పనిచేసే శ్రీరాంకిరణ్ పరిచయమయ్యాడు. తనకు వివిధ సాఫ్ట్‌వేర్ సంస్థలతో మంచి పరిచయాలున్నాయని,ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ వాసుకు తెలిపాడు. ఇదినమ్మిన వాసు తనకు తెలిసిన 17 మందిని అతడివద్దకు తీసుకువెళ్ళాడు.ఐబీఎం సంస్థలో ఉద్యోగాల కోసం వీరు శ్రీరాంకిరణ్ భార్య సంధ్యారాణి ఖతాల్లోకి ఫిబ్రవరిలో 26 లక్షల రేపాయలు పంపించారు, అనంతరం 17 మందికి ఉద్యోగాలు వచ్చినట్లు ఆఫర్ లెటర్లు ఇచ్చారు. దీంతో ఉద్యోగంలో చేరడానికి భ్యర్థులు వెళ్ళగా అవి నకిలీ అని తేలింది. దీంతో వా సంప్రదించగా మరో సంస్థలో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికాడు. ఆ తర్వాత భార్యాభర్తలు, వాసు సెల్‌ఫోన్ పనిచేయలేదు. ఎంతకీ వీరి ఆచూకీ తెలియక పోవడంతో బాధితులు జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు....

బంజారాహిల్స్‌లో పబ్‌పై దాడి...

అశ్లీల నృత్యాలు చేస్తున్న యువత అరెస్ట్..

పంజగుట్ట, అక్టోబర్ 19 ప్రభాతవార్త: బంజారాహిల్స్‌లో ఓ పబ్‌పై దాడి చేసిన పోలీసులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై కేసునమోదు చేశారు. వివరాల ప్రకారం బంజారాహిల్స్ పోలీసు స్టేషన్ పరిధిలోని టాస్ పబ్‌పై టాస్క్ ఫోర్స్ పోలీసులు మెరుపు దాడి చేశారు. 42 మంది యువతులతో అసాంఘిక నృత్యాలు చేయించడంతో పోలీసులు అక్కడున్న 142 మందిని అదుపులోకి తీసుకున్నారు. పబ్‌లో కస్టమర్లను ఆకర్షించేందుకు వివిధ రాష్ట్రాల నుండి యువతులను రప్పించి వారితో అసభ్యకర నృత్యాలు చేయిస్తున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. పట్టుబడిన వారికి పోలీసులు డ్రగ్స్ పరిక్షలు నిర్వహించి నిర్వాహకులపై కేసునమోదు చేశారు. ఎన్నిదాడులు చేస్తున్నా బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ ప్రాంతాలలో పబ్‌ల నిర్వాహకుల తీరులో మార్పురావడం లేదని స్థానిక పోలీసులు అంతర్గత సంభాషణలలో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నగర పోలీసు కమీషనర్ ఈ విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని నగరవాసులు కోరుతున్నారు.

రమణీయం రసభరితం కూచిపూడి నృత్య ప్రదర్శన

రితిక కూచిపూడి నృత్యప్రదర్శనలో దృశ్యాలు

రవీంద్రభారతి, అక్టోబరు 19 ప్రభాతవార్త : ప్రముఖ సాంస్కృతిక సంస్థ కందుల కూచిపూడి నాట్యాలయం ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో శనివారం రాత్రి గురు రవి కూచిపూడి శిష్యురాలు కె.రఘురామ్ చంద్రరావు, శైలజల తనయ కంబలదిన్నె రితిక కూచిపూడి రంగప్రవేశం శృతి లయ తాళ సమ్మిళితంగా రమణీయం, రసభరితంగాసాగి విచ్చేసిన అశేష ప్రేక్షకులను తన్మయుల్ని చేసింది. గురు జి.రవి వద్ద 2011లో నాట్యశిక్షణ ప్రారంభించి ఆయనతో కలిసి అనేక జాతీయస్థాయి ప్రదర్శనల్లో పాల్గొని మెప్పించి ప్రశంసలందుకుంది. రితిక బిటెక్ చివరి సంవత్సరం చదువుతూ నృత్యంతోపాటు క్రీడలు, ఆర్ట్స్‌లలో రాణించడం విశేషం. రితిక తన రంగప్రవేశాన్ని విఘ్నాలు కలుగకుండా హంసధ్వనిరాగం ఆదితాళంలో గణపతిని గజవదన బేడువే అని స్తుతిస్తూ ప్రదర్శనను ప్రారంభించి శివస్తుతి, స్తుతి కంజదళయతాక్షి అంటూ అమ్మవారిని కీర్తిస్తూ ప్రదర్శించి నాట్యాంశాలు అద్భుతం అపూర్వం. కృష్ణ నే బేగనే బారో, జావళి అభినయం ప్రధాన అంశాలను, భామాకలాపం, నారాయణతీర్థుల తరంగం అంశాలను తన నృత్యాభినయ మిళితంతో కనువిందుచేసి మంత్రముగ్ధులను కావించింది. గురు రవి నట్టువాంగం, ఐ.స్వేతప్రసాద్ గాత్రం, ఐ.వి.రేణుకప్రసాద్ మృదంగం, కె.చందర్‌రావు వయోలిన్, ఉమావెంకటేశ్వర్లు వేణువులతో అద్భుత వాద్యసహకారం అందించి ప్రదర్శనను మరింత రక్తికట్టించారు. అతిథులుగా పాల్గొన్న గురువు వేదాంతం నరసింహశాస్త్రి, డా. వెంకట సుబ్రహ్మణ్యం, కోక విజయలక్ష్మి, కె.లక్ష్మీనారాయణ ఆచార్య తదితరులు కళాకారిణి రతికను ఘనంగా సత్కరించి శుభాభినందనలు తెలిపి భవిష్యత్తులో అత్యుత్తమ నృత్యకళాకారిణిగా పేరొందాలని ఆశీస్సు లందించారు.

అంబర్‌పేటలో వృద్ధ దంపతుల దారుణహత్య

హైదరాబాద్,అక్టోబరు 19 ప్రభాతవార్త

అంబర్‌పేట,సాయిబాబానగర్ కాలనీలో వృద్ధ దంపతులు దారుణ హత్యకు గురైన ఘటన కలకలం రేపింది. మూడంతస్తుల భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉంటున్న వృద్ధ దంపతులు లింగారెడ్డి, ఊర్మిళాదేవిని గుర్తు తెలియని దుండగులు దారుణంగా హత్య చేశారు. తలపై బాది, గొంతు కోసి కిరాతకంగా హతమార్చినట్లు పోలీసులు గుర్తించారు. దొంగతనానికి వచ్చిన దుండగులే దంపతులను హత్య చేసి ఉంటారని, మూడు రోజుల క్రితం ఘటన జరిగి ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు.

మూసి పేరుతో ప్రజాధనం లూటీ : కెటిఆర్

ఎల్.బి.నగర్, అక్టోబర్ 19 ప్రభాతవార్త: మూసి ప్రక్షాళన పేరుతో ప్రజాధనాన్ని డ్యూటీ చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పథకం రూపొందించారని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. రూ.25 వేలకోట్లతో మొత్తం మూసి పునర్జీవం అవుతుందనే అయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం లక్షన్నర కోట్లు ఖర్చు చేస్తామని ప్రకటించడం వల్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. నగరంలోని నాగోల్ ఎస్టిపిసిని టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి శనివారం కేటీఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఢిల్లీలోని కాంగ్రెస్కు మోటారు మోయడానికి రేవంత్ రెడ్డి దిరికాడని ఎద్దేవ చేశారు. హైదరాబాద్ తో బిల్డర్ బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరభించారు. మూసి బఫర్ జోన్ లో ఉన్న వాళ్లను కబ్జాదారులని రేవంత్ ముద్రవేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలోనే అతిపెద్ద మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని నాగోల్ లో నిర్మించామని ఇక్కడ శుద్ధిచేసిన నీళ్లు నల్లగొండ జిల్లాకు వెళ్తున్నాయని తెలిపారు. రేవంత్ రెడ్డి కొత్తగా చేసేదేం లేదని అన్నారు. ఎస్ టి పి లను సక్రమంగా నడుపుకుంటే చాలని సలహా ఇచ్చారు. మూసినది హైదరాబాదుకు ఒక వరమనే దానిని మురికి కోపంగా మార్చింది కాంగ్రెస్ టిడిపి ప్రబుత్వాలేనని ఆరభించారు. హైదరాబాదులో రోజు 20 కోట్ల లీటర్ల మురికి నీరు ఉత్పత్తి అవుతుందన్నారు. దక్షిణాసియాలోనే 100% మురుగుసింది చేసే నగరం లేదని వెల్లడించారు. మురుగునీటిది 100% శుద్ధి చేస్తున్నది ఒక్క హైదరాబాదులో నేనని గుర్తు చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయంలోనే ఈ ఘనత సాధించామన్నారు. రూ.3,800 కోట్ల ఖర్చుతో ఎస్టీ పేల నిర్మాణం ప్రారంభించామని తెలిపారు. నగరంలోని 54 నాలాల నుంచి మూసిలోకి మురికినీరు వస్తుందన్నారు. టిఆర్ఎస్ హయంలో నిర్మించిన ఎస్టిపిలను రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నారని, హైదరాబాదులో 57.7 కిలోమీటర్లు మూసి ప్రవహిస్తుందని, మూషిపై 15 చోట్ల బ్రిడ్జిలను నిర్మించాలని ప్రణాళికలు తాము రూపొందించామన్నారు. చారిత్రక వారసత్వ సంపదనం కాపాడుతూ ఆధునికంగా నిర్మించాలని నిర్ణయించామన్నారు. బ్రిడ్జిల నిర్మాణానికి 545 కోట్లు మంజూరు చేశామన్నారు. రోడ్, బ్రిడ్జి, చెక్ డాం నిర్మించాలనుకున్నామని తెలిపారు. పదివేల కోట్లతో భారీ స్కై ఓవర్ నిర్మించాలనుకున్నామని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, మహమూద్ అలీ ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి, కాలేరు వెంకటేష్, బండారి లక్ష్మారెడ్డి, ముఠాగోపాల్, వివేకానంద, మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీలు సురభి వాణిదేవి, మాజీ కార్పొరేటర్ జిన్నారం విట్టల్ రెడ్డి, కొప్పుల విఠల్ రెడ్డి, జివి.సాగర్ రెడ్డి, భవాని ప్రవీణ్ కుమార్, చెరుకు ప్రశాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్టిపిసిని పరిశీలిస్తున్న కేటీఆర్, సబితా ఇంద్రారెడ్డి

నాలుగేళ్లలో 20లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణమే లక్ష్యం

-కుల మతాలు, పార్టీలకు అతీతంగా పేదలకు అందజేస్తాం
-మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్

హైదరాబాద్, అక్టోబరు 19,ప్రభాతవార్త: రానున్న నాలుగేళ్లలో 20లక్షల

విద్యార్థుల విద్యాభివృద్ధికి పోషకులు సహకరించాలి

పోషకుల సమావేశంలో మాట్లాడుతున్న డిఈఓ రాధాకిషన్

పాపన్నపేట, అక్టోబరు 19, ప్రభాతవార్త: విద్యార్థుల విద్యాభివృద్ధికి పోషకులు తమవంతు సహకారం అందించాల్సి ఉంటఉందని జిల్లా విద్యాధికారి రాధాకిషన్ అన్నారు. శనివారం మండల పరిధిలోని పొడిచాన్‌పల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో పోషకుల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాధాకిషన్ తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ, విద్యార్థుల ప్రవర్తనలో మార్పులు గోచరిస్తే పోషకులు విషయాన్ని ఉపాధ్యాయుల దృష్టికి తీసుకురావాలన్నారు. విద్యార్థులు అన్ని రంగాల్లో ముందడుగు వేయాలంటే ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తమవంతు చొరవ తీసుకోవాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ ప్రతాప్‌రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, కిషన్, భద్రయ్య, భవాని ప్రసాద్, శివశంకర్, చంద్రకాంత్, శశికళ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫాజిల్ హుస్సేన్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వనదుర్గమ్మను దర్శించుకున్న న్యాయమూర్తి

పాపన్నపేట, అక్టోబరు 19, ప్రభాతవార్త: ఏడుపాయల వనదుర్గా భవాని మాతను హైకోర్టు న్యాయమూర్తి విజయసేన్‌రెడ్డి శనివారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న న్యాయమూర్తి పోలీసుల గౌరవవందనాన్ని స్వీకరించగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. ఆలయ అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా న్యాయమూర్తి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు న్యాయమూర్తికి ఆశీర్వచనాలు చేయగా ఆలయ ఈఓ చంద్రశేఖర్ పూలమాలలు వేసి శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందచేశారు. కార్యక్రమంలో జిల్లా న్యాయమూర్తి లక్ష్మీ శారద, న్యాయమూర్తి రిటలాల్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్‌డిఓ రమాదేవి, పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్, రెవిన్యూ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పత్తిపంటపై క్షేత్ర దినోత్సవం

చౌటకూరు రైతువేదికలో పత్తిపంటపై క్షేత్రదినోత్సవం దృశ్యం

చౌటకూరు, అక్టోబరు 19, ప్రభాతవార్త: మండల కేంద్రమైన చౌటకూరులోని రైతువేదికలో శనివారం అధిక సాంద్రత పద్ధతిలో గ్రామానికి చెందిన జాఫర్ సాగుచేస్తున్న పత్తిపంటపై సంగుపేట ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా ఏరువాక కేంద్రం సమన్వయకర్త, శాస్త్రవేత్త రాహుల్ విశ్వకర్మ మాట్లాడుతూ, సాధారణ పత్తిసాగు కంటే అధిక సాంద్రత పద్ధతిలో సాగుచేసిన పత్తి దిగుబడి అధికంగా వస్తుందన్నారు. పంటకు గులాబిరంగు కాయతొల్చు పురుగు బారినుంచి తప్పించుకునే అవకాశాలు ఉంటాయన్నారు. పూత, కాయ బాగా వచ్చినట్లు పంటను సాగుచేస్తున్న జాఫర్ తోటి రైతులకు వివరించారు. శాస్త్రవేత్త కె.సరిత మాట్లాడుతూ, వరి, పత్తిపంటలో పాటించాల్సిన యాజమాన్య పద్ధతులు, ఎరువుల యాజమాన్యం, పురుగుల ఉధృతి గమనించుట కొరకు ఎకరాకు 4 నుంచి 6 లింగాకర్షక బుట్టలు అమర్చాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ రైతులు, వైపి-2 రేఖా మనోజ్, వైపి-1 శ్రీకాంత్, ఎస్.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయ అవగాహన సదస్సు

న్యాయ అవగాహన సదస్సులో మాట్లాడుతున్న న్యాయమూర్తి ధనలక్ష్మి

చౌటకూరు, అక్టోబరు 19, ప్రభాతవార్త: మండల కేంద్రమైన చౌటకూరులోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో శనివారం న్యాయ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి జోగపేట కోర్టు న్యాయమూర్తి ధనలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పోక్సో చట్టం గురించి మాట్లాడుతూ చిన్నపిల్లలపై లైంగిక వేధింపులు జరిగితే వెంటనే అరుపులు చేస్తూ, పోషకులకు, ఉపాధ్యాయులకు తెలపాలన్నారు. 18 ఏండ్లు నిండాకనే డ్రైవింగ్ లైసెన్స్‌లు తీసుకోవాలని, క్రమశిక్షణతో రోజులు గడపాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ, ప్రధానోపాధ్యాయులు ఎస్.కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

6గురు పేకాట రాయుళ్లపై కేసు నమోదు

జూదరులను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

సిర్గాపూర్, అక్టోబరు 19, ప్రభాతవార్త: శుక్రవారం రాత్రి గుట్టుచప్పుడు కాకుండా జూదం ఆడుతున్న 6గురిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెంకట్‌రెడ్డి తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం.. పోలీసు ఠాణా పరిధిలోని అంతర్‌గామ గ్రామశివారులో ఈగల్‌కుచ్చ వద్ద 6గురు (కుర్మా కృష్ణ గొండ, మలిపటేల్ రమేష్, వడ్ల దిగంబర్, మల రాములు, ఎర్రోళ్ల యేసప్ప, గాండ్లవిఠల్) పేకాట ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం అందటంతో పోలీసులు సిబ్బందితో కలిసి దాడిచేసి జూదరులు తమ కాళ్లకు పనిచెప్పే అవకాశం ఇవ్వకుండా అదుపులోకి తీసుకున్నామన్నారు. జూదరుల నుంచి పేకముక్కలు, 5180 నగదు స్వాధీనం చేసుకున్నామని, జూదరులను కోర్టులో రిమాండ్‌కు పంపించామన్నారు. గ్రామాల్లో ఎవరైనా పత్తాలు ఆడితే కఠినచర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

విద్యుత్ షాక్‌తో రైతు మృతి

వెల్దుర్తి, అక్టోబర్ 19 ప్రభాతవార్త: అడవిపందుల నుంచి రక్షణ కోసం పంట పొలానికి అమర్చిన విద్యుత్‌వైర్ తగిలి రైతు విద్యుత్‌షాక్‌కు గురై మృతిచెందిన సంఘటన మండలంలోని యశ్వంతరావుపేట్‌గ్రామంలో శనివారం వెలుగులోకి వచ్చింది. పోలీసుల సమాచారం ప్రకారం, యశ్వంతరావుపేట గ్రామానికి చెందిన జి.యాదయ్య (46) అడవిపందుల రక్షణ కోసం పంట పొలానికి అమర్చిన విద్యుత్‌వైర్ తగలడంతో విద్యుత్‌షాక్‌తో మృతిచెందాడు. శనివారం ఉదయం మృతుడి భార్య ఇందిర వెళ్లి చూసి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

కోర్టు భవనాన్ని ప్రారంభించిన హైకోర్టు న్యాయమూర్తి

అల్లాదుర్గంలో సివిల్‌కోర్టు భవానాన్ని ప్రారంభిస్తున్న హైకోర్టు న్యాయమూర్తి విజయ్‌సేన్‌రెడ్డి

అల్లాదుర్గం, అక్టోబరు 19, ప్రభాతవార్త: మెదక్ జిల్లా మండల కేంద్రమైన అల్లాదుర్గంలో ఏర్పాటు చేసిన సివిల్ కోర్టు భవనాన్ని హైకోర్టు న్యాయమూర్తి విజయసేన్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. కోర్టు భవనం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన న్యాయమూర్తి విజయ్‌సేన్‌రెడ్డిని జిల్లా న్యాయమూర్తి లక్ష్మీశారద, జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, ఎస్‌పి ఉదయ్‌కుమార్‌లు ఘనస్వాగతం పలికారు. వేద బ్రాహ్మణులు ప్రవీణ్‌శర్మ వేదమంత్రాలు వల్లిస్తుండగా కోర్టుభవనాన్ని న్యాయమూర్తి ప్రారంభించాక, సివిల్‌కోర్టు న్యాయమూర్తిగా రీటాలాల్ చందర్ బాధ్య తలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి విజయ్‌సేన్ రెడ్డి మాట్లాడుతూ, పేద ప్రజలకు సత్వర న్యాయం అందించే ఉద్దేశంతో అల్లాదుర్గంలో కోర్టును ప్రారం భించామన్నారు. ప్రజలు అభివృద్ధి పథం లోకి రావాలంటే, కక్షలు, కార్పణ్యాలతో రగిలిపోకుండా ప్రశాంతంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. తను మెదక్ జిల్లా శంకరంపేట్ మండలం తన నాయనమ్మ, తాతయ్యల ఊరేనని, తాను ఈ ప్రాంత వ్యక్తినే అని గుర్తుచేశారు. సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ప్రకారం మెయింటెనెన్స్ కేసు త్వరగా పరిష్కారం చేయాలని, చైల్డ్‌కస్టడీ, విడాకులు, క్రిమినల్ సంబంధించిన కేసులు ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలన్నారు. చట్టాలకు అనుగుణంగా ప్రజలు నడుచుకోవాలని సూచించారు. జిల్లాలో లీగల్ సర్వీస్ అథారిటీ విజయపథంలో ముందుకు పోతున్నదని పేర్కొన్నారు. న్యాయమూర్తి విజయ్‌సేన్‌రెడ్డిని మెదక్, నర్సాపూర్, జోగిపేట, సంగారెడ్డి, నారాయణఖేడ్ బార్ అసిసియేషన్ ఆధ్వర్యంలో మొమెంటోలు అందచేసి శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా న్యాయమూర్తి లక్ష్మీశారద, జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, ఎస్‌పి ఉదయ్‌కుమార్, సీనియర్ సివిల్ జడ్జి జితేందర్, మెదక్ జూనియర్ సివిల్ జడ్జి రీటాలాల్ చందర్, నర్సాపూర్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి అనిత, బార్ అసోసియేషన్ అధ్యక్షులు సుభాష్‌గౌడ్, జనరల్ సెక్రటరీ శ్రీపతిరావు, న్యాయవాదులు ప్రతాపరెడ్డి, కృష్ణారెడ్డి, పి.సంగమేశ్వర్, నారాయణరెడ్డి, ఇక్బాల్, జి.సంగమేశ్వర్, వర్మ, జనార్ధన్‌రెడ్డి, బాలయ్య శ్రీనివాస్‌గౌడ్, ప్రశాంత్, చిరంజీవి, రవిగౌడ్, జిల్లా పాలన యంత్రాంగం బార్ అసోసియేషన్ ప్రతినిధులు, పోలీసు, రెవిన్యూ, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యారంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసింది

హుస్నాబాద్ రూరల్, అక్టోబర్ 19, ప్రభాతవార్త: రాష్ట్రంలో విద్యావ్యవస్థను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ ఒక ప్రకటనలో తెలిపారు. రేవంత్‌రెడ్డి అనాలోచిత విధానాల వల్ల రాష్ట్రంలో పేద విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారన్నారు. గురుకుల భవనాలకు అద్దె చెల్లిస్తలేరని, పేద విద్యార్థులకు కనీసం అన్నం పెట్టలేని స్థితికి కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. ఇప్పటికైన విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడకుండా గురుకులాలకు అద్దె చెల్లించి, ఫీజురియంబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రూప్-1 పరీక్షలను వాయిదా వేయాలని కోరినందుకు అభ్యర్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం సరైంది కాదన్నారు. హాస్టల్లోకి చొచ్చుకెళ్ళి మరీ అరెస్టులు చేయడం హేయమైన చర్యని తెలిపారు.

బీఆర్ఎస్ నూతన అధ్యక్షులుగా మాజీ ఎంపీటీసీ

నూతనంగా ఎన్నికైన వారిని సన్మానిస్తున్న దృశ్యం

గుమ్మడిదల, అక్టోబర్ 19 ప్రభాతవార్త: బీఆర్ఎస్ పార్టీ గుమ్మడిదల మండల నూతన అధ్యక్షులుగా కొత్తపల్లి ప్రభాకర్‌రెడ్డిని ముఖ్యనాయకుల సమక్షంలో ఎన్నుకున్నారు. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలంలోని సీజీఆర్ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ముఖ్యనాయకుల, కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ నూతన అధ్యక్షులుగా కొత్తపల్లి ప్రభాకర్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయనతో పాటు ఉపాధ్యక్షులుగా కొత్తపల్లి మల్లేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి అన్నారం నరహరిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించడమే లక్ష్యంగా స్థాపించబడిన బీఆర్ఎస్ పార్టీ ఎన్నో కష్టాలు చూసిందని అన్నారు. అయినప్పటికీ వెనుకడుగు వేయకుండా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో ప్రత్యేకరాష్ట్రం సాధించి రెండుసార్లు అధికారంలోకి వచ్చిందన్నారు. గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, జిల్లా మంత్రి హరీష్‌రావుల ఆధ్వర్యంలో ఎన్నో పదవులు అనుభవించిన నాయకులు నేడు అధికారం మారగానే పార్టీ మారడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పక్కన పెట్టి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. నూతన మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలంలో పార్టీని బలోపేతం చేయడమే కాక కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసేంత వరకు ప్రజాగొంతుకై ప్రశ్నిస్తామన్నారు. నూతనంగా ఎన్నుకోబడ్డ మండల నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న రోజుల్లో మరింత బలోపేతంగా పనిచేస్తామని ధీమా వ్యక్తంచేశారు. ఈసందర్భంగా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ అన్ని గ్రామాలలో నాయకులను కలుపుకొని పార్టీని బలోపేతం చేస్తూ కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావుల ఆశయాలకు అనుబంధంగా పనిచేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, అన్నిగ్రామాల కమిటీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని అప్పులపాలు చేసింది కెసిఆర్ కుటుంబమే

గజ్వేల్, అక్టోబర్ 19 (ప్రభాతవార్త): అభివృద్ధి పేరిట రాష్ట్రాన్ని ఆర్థిక విధ్వంసం చేసిన మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు కనీసం భవనాల అద్దెలు కూడా చెల్లించలేని దుస్థితికి రాష్ట్రాన్ని దివాలా తీయించినట్లు సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి ఆరోపించారు. శనివారం గజ్వేల్ మండలం అక్కారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దయెత్తున తూంకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం నర్సారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రాన్ని పదేళ్ల పాటు పాలించిన కెసిఆర్ కుటుంబం కేవలం తమకు కమిషన్లు వచ్చే పనులకే ప్రాధాన్యత ఇచ్చినట్లు విమర్శించారు. రాష్ట్రాభివృద్ధి, పేదల సంక్షేమాన్ని జీర్ణించుకోలేని ప్రతిపక్ష బిఆర్ఎస్‌నేతలు ఉనికి కాపాడుకునేందుకే మూసీ, హైడ్రా నిర్వాసితులను రెచ్చగొడుతున్నట్లు స్పష్టంచేశారు. బాధితులను ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటూ వారిని ఒప్పించి ఖాళీ చేయిస్తుండగా అండగా ఉంటామని ప్రతిపక్ష నాయకులు చెబుతూ బాధితులతో కలిసి కేసులు వేయిస్తున్నారన్నారు. ప్రభుత్వానికి మంచి పేరు రావద్దనే లక్ష్యంతో బిఆర్ఎస్, బిజెపిలు ముందుకు వెళ్తున్నట్లు విమర్శించారు. సబ్ రిజిష్టర్ కార్యాలయాలు, గురుకులాలకు గత 30 నెలలుగా అద్దెలు చెల్లించకపోవడం, కమిషన్లు ఇవ్వని కాంట్రాక్టర్లకు బిల్లులు మంజూరు చేయకపోవడం, ఆర్థిక ప్రయోజనం జరిగే మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కెసిఆర్ కిట్లు, బతుకమ్మ చీరలు వంటి పథకాలకు ప్రాధాన్యత ఇచ్చి దండుకున్నట్లు స్పష్టంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం పదినెలల్లోనే ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని పేర్కొన్నారు.

ఇంటింటికీ ఆరోగ్య పరీక్షలు

ఇంటింటి ఆరోగ్య సర్వే నిర్వహిస్తున్న దృశ్యం

గుమ్మడిదల, అక్టోబర్ 19 ప్రభాతవార్త: ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గుమ్మడిదల మండల పరిధిలోని అన్ని గ్రామాలలో వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి 30 సంవత్సరాల పైబడిన ప్రతి ఒక్కరికీ వైద్య పరీక్షలు చేసి కావలసిన మందులను అందజేస్తున్నారు. శనివారం గుమ్మడిదల ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మధుకర్ ఆధ్వర్యంలో ఇంటింటి ఆరోగ్య సర్వే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరూ వైద్య పరీక్షలు చేయించుకోవాలని, ముఖ్యంగా దీర్ఘకాలిక వ్యాధులైన ఆస్తమా, బీపీ, షుగర్, గుండె స్ట్రోక్, దీర్ఘకాలిక పుండ్లు మొదలైన వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించడానికి ఈ వైద్యం సహాయపడుతుందని తెలిపారు. వ్యాది లక్షణాలు కలిగిన వారు, ప్రజలు ఎలాంటి అనారోగ్యంతో బాధపడుతున్నా వైద్య సిబ్బంది ఇంటింటి పరీక్షల నిమిత్తం వచ్చినప్పుడు తెలియజేసి సకాలంలో వైద్య సేవలను పొంది ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించవచ్చని తెలిపారు. గుమ్మడిదల మండల పరిధిలో ఇప్పటివరకు 26,243 జనాభాకు గాను 13,843 మందికి పరీక్షలు చేయడం జరిగిందని అన్నారు. ఎవరైనా అనారోగ్యంగా ఉన్నట్లు తేలితే వైద్యుల సూచన మేరకు తగిన నియమాలు పాటించి మందులు వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్‌వో శ్రీనివాసరావు, ఏఎన్ఎం స్వరూప, వైద్య సిబ్బంది అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు డీఏ మంజూరు చేయాలి

మెదక్ మున్సిపాలిటీ, అక్టోబర్ 19 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు వెంటనే డీఏ మంజూరు చేయాలని మెదక్ మండల పీఆర్టీయూ బాధ్యులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం పీఆర్టీయూ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శిరిగ చంద్రశేఖర్, ఇమ్మడి సంతోష్ కుమార్, రాష్ట్ర నాయకులు వేముల శ్రీనివాస్, సాయిలు మెదక్‌లో విలేకరులతో మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన ఐదు డీఏలను త్వరలో జరగబోయే మంత్రివర్గ సమావేశంలో మంజూరు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్ మల్లేశం గౌడ్

కొల్చారం, అక్టోబర్ ప్రభాతవార్త: రైతులు ఆందోళన చెందవద్దని, చివరి గింజ వరకు రైతుల నుండి ధాన్యాన్ని కొనోగోలు చేస్తామని, రైతులకు ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సన్న రకం ధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇవ్వడం జరుగుతుందని కొల్చారం మండలం కిష్టాపూర్ సొసైటీ చైర్మన్ నాగుల గారి మల్లేశం గౌడ్ అన్నారు. శనివారం కొల్చారం మండల పరిధిలోని కిష్టాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ నాగులగారి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సహకార సంఘం డైరెక్టర్లు, రైతుల సమక్షంలో తూకానికి కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం వరి ధాన్యాన్ని తూకం చేసి కొనుగోళ్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ నాగులగారి మల్లేశం గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏదైతే మాట ఇచ్చారో అట్టి మాట ప్రకారం సన్న రకం ధాన్యానికి 500 బోనస్ ఈ వర్షాకాలం నుంచి మొదలు పెడుతున్నం కాబట్టి దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రతి రైతు కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

బర్దీపూర్‌లో మృత్యుంజయ హోమాలు-పోటెత్తిన భక్తులు

బర్దీపూర్ దత్తగిరి ఆశ్రమంలో మృత్యుంజయ హోమాల్లో పాల్గొన్న దంపతులు

ఝరాసంగం, అక్టోబర్ 19, ప్రభాతవార్త: ప్రజలు సుభిక్షంగా ఉండాలని, విశ్వశాంతి ధర్మరక్షణ కొరకు మృత్యుంజయమంత్ర సహస్రయజ్ఞాలు నిర్వహిస్తున్నట్లు మండలంలోని బర్దీపూర్ గ్రామంలోని దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతులు వైరాగ్యశిఖామణి అవదూత గిరిమహారాజ్(అప్పగారు), ఉత్తరాధికారి సిద్ధేశ్వరానంద గిరి మహారాజ్‌లు అన్నారు. ప్రతి మాసం పౌర్ణమి పర్వదినం అనంతరం విదియ పర్వదినాన దత్తగిరి ఆశ్రమంలో మృత్యుంజయ హోమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శనివారం ఆశ్రమంలోని యజ్ఞశాలలో నిర్వహించిన మహా మృత్యుంజయ మహాయజ్ఞాన్ని వైదికమంత్రాలతో శాస్త్రోక్తంగా ఉదయం 10గంటల నుంచి హోమాలు ప్రారంభించారు. గణపతిపూజ, మహా మంగళ హారతి కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామస్థులతో పాటు జహీరాబాద్ డివిజన్ పరిధిలోని గ్రామాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ ప్రాంతాల నుంచి భక్తులు చేరుకుని హోమాల్లో పాల్గొన్నారు. కార్యక్రమానికి అదనపు ఎస్పీ సంజీవరావు, జహీరాబాద్ డిఎస్‌పి రాంమోహన్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా కొండాపూర్ సంగ్రామ్ మహారాజ్, వీరేశ్వర శివాచార్య, విశ్వానందగిరి మహారాజ్, విశ్వమాను ధర్మ ప్రచారసంఘం సభ్యులు పాల్గొన్నారు. ఎస్ఐ నరేష్ ఆధ్వర్యంలో ఆశ్రమ పరిసరాల్లో బందోబస్తును నిర్వహించారు.

మృత్యుంజయ హోమాలు నిర్వహించే తేదీలు...

ప్రతి మాసం పూర్ణిమ అనంతరం వచ్చే విదియ రోజున ఆశ్రమంలో మహా మృత్యుంజయ హోమాలు నిర్వహిస్తున్నట్లు ఆశ్రమ పీఠాధిపతి వైరాగ్యశిఖామణి అవధూత గిరి మహారాజ్ (అప్పగారు) తెలిపారు. నవంబరు మాసంలో 17న, డిసెంబరులో 17న, జనవరిలో 15న, ఫిబ్రవరి మాసంలో 14న, మార్చిలో 16న మహామృత్యుంజయ హోమాలు నిర్వహిస్తామన్నారు.

కొత్తపల్లి - హుస్నాబాద్ 4లైన్‌వే

హుస్నాబాద్ రూరల్, అక్టోబర్ 19, ప్రభాతవార్త: కొత్తపల్లి నుండి హుస్నాబాద్ వరకు 4లైన్‌వే రోడ్ల విస్తరణకు రూ.77.20కోట్ల నిధులు మంజూరు అయినట్లు రాష్ట్రరవాణా, బీసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ కొత్తపల్లి నుండి హుస్నాబాద్‌కు వెళ్ళాలంటే ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారి కల సాకారం అయిందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రెవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రోడ్ల, భవనాలశాఖామంత్రి కోమటిరెడ్డి, వెంకట్‌రెడ్డిలకు మంత్రి పొన్నంప్రభాకర్ ధన్యవాదాలు తెలిపారు. దీంతో నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తంచేశారు.

గాంధీ భవన్‌లో మండల కో-ఆర్డినేటర్ల హాజరు

చేర్యాల, అక్టోబర్ 19, ప్రభాతవార్త: హైదరాబాద్ గాంధీభవన్‌లో జరిగిన సమావేశానికి రాష్ట్ర సోషల్ మీడియా మండల కో-ఆర్డినేటర్లు శనివారం హాజరయ్యారు. ఈ సందర్భంగా జనగామ నియోజవర్గ సోషల్ మీడియా కన్వీనర్ దాసరి క్రాంతితో పాటు చేర్యాల మండల కో-ఆర్డినేటర్ అందెనాని బాబు, కొమురవెల్లి మండల కన్వీనర్ చింతల రమేష్, నవాజ్, గొండ్ల శ్రీనివాస్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్యతిథిగా రాష్ట్ర కో-ఆర్డినేటర్ పెట్టెం నవీన్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికల్లో సోషల్ మీడియా ముందుండాలని పార్టీ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్ళాలని తెలియజేశారని వారు తెలిపారు.

ప్రజానాయకుల నీడలో నిందితులు



ఫోటో5: విలేకరులతో మాట్లాడుతున్న నాగరాజు, ప్రభాకర్, పెంటయ్య

కొల్చారం, అక్టోబర్ 19 ప్రభాతవార్త: మెదక్ జిల్లా కొల్చారం మండలం తుక్కాపూర్ గ్రామంలో దళితులపై జరిగిన సంఘటన హేయమైన చర్య అని సీపీఎం నర్సాపూర్ డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు, ఎమ్మార్పీఎస్ జాతీ ఉపాధ్యక్షులు పురై ప్రభాకర్, జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రచార కార్యదర్శి అక్కల పెంటయ్యలు అన్నారు. శనివారం దాడికి గురైన దళితులతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ అంతరిక్షంలోకి వెళ్తున్న సైన్స్ ఒకవైపు ఉంటే నేడు గ్రామాలలో అంటూ ముట్టు అంటూ దళితులపై నేటికీ దాడులు నిర్వహిస్తూ మానసికంగా, శారీరకంగా హింసిస్తున్న సందదర్భాలు అనేకం జరగడం సిగ్గుచేటన్నారు. కొల్చారం మండలం తుక్కాపూర్ గ్రామంలో బతుకమ్మలు ఆడుతున్న సందర్భంగా కరెంట్ పోయిందని ఫోన్ టార్చ్ వేసుకొని పక్క నుండి వస్తున్న దళిత యువకుడు రమేష్‌ను అమ్మాయి ఫోట్ తీసావు అంటూ బూతు మాటలు తిడుతూ భౌతికదాడి చేయడం సరైంది కాదన్నారు. తన కొడుకుని ఎందుకు కొడుతున్నారు, ఎందుకు తిడుతున్నారని అడగడానికి వచ్చిన రమేష్ తండ్రిపై కూడా బూతు మాటలు తిట్టడం, అక్కడి నుండి వారింటి వెళ్లిపోయినా వెంటాడి వెంటాడి దళితుల ఇళ్లలోకి చొరబడి కొట్టడం ఏంటని ప్రశ్నించారు. విషయం తెలుసుకున్న పోలీసులు వీడియోలు తీస

టూరిజం హోటల్ నిర్మాణం కోసం నిధుల మంజూరు చేస్తూ జీఓ జారీ

బొంరాస్‌పేట్,అక్టోబరు19,ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం టూరిజంశాఖ అధ్వర్యంలో బొంరాస్‌పేట్ మండలం నాగిరెడ్డిపల్లి గ్రామంలోని పరమేశ్వర దేవాలయం గుట్టపై హోటల్ నిర్మాణం కోసం ప్రభుత్వం 10కోట్ల రూపాయాల నిధులు మంజూరు చేస్తూ జీఓ నంబర్ 296ను విడుదల చేయడం జరిగింది.టూరిజం హోటల్ నిర్మాణం కోసం సీఎం రేవంత్‌రెడ్డి నిధులు మంజూరు చేస్తూ జీఓ జారీచేయడం చాలా సంతోషంగా ఉందని ఈ ప్రాంతం అభివృద్ధి చెందడంతోపాటు యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని స్థానికులు అనందం వ్యక్తం చేస్తున్నారు.

మంచినీటి సరఫరలో అప్రమత్తంగా ఉండాలి ఎమ్మేల్యే కాలె యాదయ్య

శిక్షణా శిబిరంలో మాట్లాడుతున్న ఎమ్మేల్యే కాలె యాదయ్య

నవాబుపేట అక్టోబరు 17 ప్రభాతవార్త: ఆరోగ్యానికీ ప్రామానికం మంచినీళ్ళని గ్రామాల్లో మంచినీటి సరఫరలో అప్రమత్తంగా ఉండాలని చేవెళ్ళ ఎమ్మేల్యే కాలెయాదయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో గ్రామపంచాయతీల్లో నీటిని సరఫరా చేసే కార్మికులకు నాలుగు రోజుల శిక్షణాకార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథ ద్వార సరఫరా చేస్తున్న మంచినీటిలో పుష్కలంగా మినరల్స్ ఉన్నాయని ఆయన అన్నారు. మిషన్ భగీరథ ద్వార సరఫరా చేస్తున్న మంచినీరు కలుషితం కాకుండా ఎప్పటి కప్పుడులీకేజీలను గమనించి వెంటనే చర్యలు తీసు కోవాలని సూచించారు. నాలుగు రోజులపాటు కొనసాగుతున్న శిక్షణను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుని ప్రజలకు సేవ లందించాలని సూచించారు. డీఈఈ రత్నప్రసాద్ మాట్లాడుతూ ప్రజలు మిషన్ భగీరథ నీటినే త్రాగాలన్నారు. వాటిలో విలువైన పోషకాలు ఉన్నాయని చెప్పారు. భగీరథ నీటిలో 200 నుండి 500 వరకు క్యాల్సియం, 1.2 నుండి 1.5 శాతం ఫ్లోరైడ్, 22 నుండి 50 వరకు మెగ్నిషియం, 6.5 నుండి 8.5 ఐరన్, క్లోరిన్ ఉంటాయని చెప్పారు. గ్రామాల్లో లభిస్తున్న డబ్బా నీటిలో ఏలాంటి ఉపయోగకరలక్షణాలు లేవని పైగా పలు సమస్యలు ఏర్పడుతాయని చెప్పారు. ఎంపీడీవో అనురాధ, గ్రీడ్ డీఈఈ సువర్చల, ఏఈఈ సాయినాథ్, పాల్గొన్నారు.

బీఆర్ఎస్ దసరా సమ్మేళనం

విజయవంతం చేయండి కర్నాటి రమేష్ గౌడ్

యాచారం అక్టోబరు19,ప్రభాతవార్త : యాచారం మండల పరిధిలోని బొంగుళూర్ గేట్ ప్రమిదా కన్వేన్షన్స్‌లో ఆదవారం (నేడు) ఉదయం 10 గంటలకు మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బిఆర్ఎస్ కార్యకర్తల దసరా సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్నాటీ రమేష్ గౌడ్ పేర్కొన్నారు.సమావేశానికి మాజీ మంత్రి కెటిఆర్ ,మాజీ మంత్రులు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి,పాల్గొంటారని పేర్కొన్నారు. రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్,మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి,ఆధ్వర్యంలో జరుగనున్న కార్యక్రమానికి ప్రతి గ్రామం నుండి మున్సిపల్ వార్డుల నుండి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయ కులు, ప్రజాప్రతినిధులు పెద్దఎతున తరలిరావాలని పిలుపునిచ్చారు.

నీట్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన నందివనపర్తి చర్ల రిషిక్ రెడ్డి

యాచారం అక్టోబరు19,ప్రభాతవార్త : చదువు తప్ప మరే ధ్యాస లేకుండా ఎంబిబిఎస్ఏ లక్ష్యంగా చర్ల రిషిక్‌రెడ్డి నిట్‌లో 650 మార్కులు సాధించి ఆదర్శంగా నిలిచాడు. యాచారం మండల నందివనపర్తి గ్రామానికి చెందిన చెర్ల సురేందర్ రెడ్డి రుద్రమ దంపతుల ఏకైక కుమారుడు సాధారణ పాఠశాల చదువుతూ చదివే లక్ష్యంగా నడుచుకోని నీట్ జాతీయ స్థాయి పరీక్షల్లో 720 మార్కులకు 650 కైవసం చేసుకొని స్టేట్ 324 ర్యాంకు సాధించారు. విద్యాభ్యాసం నందివనపరినత గౌతమి పాఠశాలల్లో ప్రాథమిక విద్య,6 నుంచి 9 వరకు యాచారం జోవియల్ హైస్కూల్లో,పదవ తరగతి ఇబ్రహీంపట్నం శ్రీ చైతన్యలో పదికి పది సాధించాడు.2023-24 ఇంటర్మీడియట్ పూర్తిచేసుకొని నీట్‌లో ఉత్తమ ఫలితాలు సాధించాడు .గ్రామంలో విద్యా వంతులు తోటి విద్యార్థులు రిషిక్ రెడ్డిని సన్మానించి ఆయనను ఆదర్శ ంగా తీసుకొని భవిష్యత్తులో చిన్నారులు చదువుకోవాలని సూచన చేశారు.ఎంతోమంది నీట్ పరీక్షలలో రెండు మూడు సార్లు రాస్తే తప్ప ఉత్తమ ఫలితాలు సాధించలేదు.రిషక్ రెడ్డి,మొదటి సారి ఉత్తమ ఫలితాలను సాధించడం గర్వకారణం అంటున్నారు.

రిషిక్‌రెడ్డిని జోవియల్ స్కూల్ ప్రిన్సిపల్ రేఖ శ్రీధర్ బాబు సన్మానిస్తున్న దృశ్యం

ఆదిబట్ల మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు

ఆదిభట్ల అక్టోబరు19,ప్రభాతవార్త : ఆదిభట్ల మున్సిపాలిటీ నూతన అభివృద్ధి పనులను మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి ప్రారంభించారు.ఆదిభట్ల మున్సిపాలిటీ 1,13,14 వార్డులలో దాదాపు 65 లక్షల రూపాయలతో నూతన పనులను ప్రారంభించారు.ఈ పనుల్లో భాగంగా సిసి రోడ్లు,అండర్ డ్రైనేజీ ,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే విధంగా పనులను ప్రారంభించారు.అనంతరం చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ....ఆదిభట్ల మున్సిపాలిటీ అభివృద్ధి లక్ష్యంగా దశలవారీగా ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిద్దేందుకు సాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లావణ్య పాండురంగారెడ్డి,మర్రి అర్చన రామ్ రెడ్డి,మాజీ జడ్పిటిసి పొట్టి ఐలయ్య,ఆదిభట్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌని బాలరాజ్ గౌడ్,బెంగళూరు మాజీ సర్పంచ్ పల్లె గణేష్ గౌడ్,మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణపాల్గొన్నారు.

గ్రూప్-1 అభ్యర్థులకు వైఎస్‌రెడ్డి ట్రస్టు వసతి కల్పన

ఘట్‌కేసర్, అక్టోబర్ 19, ప్రభాతవార్త: టీజీపీఎస్‌సీ నిర్వహించనున్న గ్రూప్-1 పరీక్ష అభ్యర్థులకు అవసరమైన వసతి కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు-ఘట్‌కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి తెలిపారు. ఘట్‌కేసర్ ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 21 నుంచి వారం రోజుల పాటు గ్రూప్-1 పరీక్షలు జరుగనున్న నేపథ్యంలో హాజరయ్యే అభ్యర్థులకు వసతి కల్పిస్తున్నట్లు తెలిపారు. ఘట్‌కేసర్ పరిసరాల్లోని కళాశాలల్లో దాదాపు 3 వేల మంది అభ్యర్థులు పరీక్షలు రాసే అవకాశం ఉందని వారు వార ంరోజుల పాటు ఇతర ప్రాంతాల నుంచి రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతారని తెలిపారు. వైఎస్ రెడ్డి ట్రస్టు ద్వారా అభ్యర్థులకు తగిన వసతి ఏర్పాటు చేశామని అభ్యర్థులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సెల్ 9849441789, 9652577525లకు సంప్రదించి వివరాలు తెలుసుకోవాలని ఆయన సూచించారు. ఈసమావేశంలో వైఎస్ రెడ్డి ట్రస్టు సభ్యులు జిల్లాల రాజశేఖర్‌రెడ్డి, అనిల్‌గౌడ్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం కార్యదర్శి బాల్‌నర్సయ్య

కొండపాక, అక్టోబర్ 19, ప్రభాతవార్త ఇందిరమ్మ ఇండ్ల గ్రామ కమిటీల నియమకంలో ఏకపక్ష నిర్ణయాలు చేయకూడదని సిపిఎం మండల కార్యదర్శి అమ్ముల బాల్‌నర్సయ్య అన్నారు. శనివారం మండల పరిధిలోని వెలికట్ట క్రాస్‌రోడ్డు వద్ద విలేకరులతో మాట్లాడుతూ ఇందిరమ్మ గ్రామ కమిటీలను గ్రామ సభల ద్వారానే ఎను ్నకోవాలని అయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా నాలుగు గోడల మద్య కాంగ్రెస్ నాయకులు కూర్చోని ఏర్పాటు చేయడం సరి కాదన్నారు.

గ్రూపు రాజకీయాతోనే కల్వకుర్తిలో బీఆర్ఎస్ ఓటమి

విలేకరులతో మాట్లాడుతున్న కల్వకుర్తి మాజీఎమ్మెల్యే గుర్కాజైపాల్‌యాదవ్

- రాజకీయ భిక్ష పెట్టిన బీఆర్ఎస్‌పై ఎమ్మెల్యే నిందలు
- కేసీఆర్, కేటీఆర్‌పై ఆరోపణలు చేసే అర్హత కసిరెడ్డికి లేదు
- ఘాటుగా విమర్శించిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్

ఆమనగల్లు,అక్టోబరు19, ప్రభాతవార్త : సార్వత్రిక ఎన్నికల్లో కల్వకుర్తి నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ పార్టీ ఓటమికి ప్రస్తుత ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గ్రూపు రాజకీయాలేకారణమని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ గుర్కా జైపాల్‌యాదవ్ ఆరోపించారు. స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీలో చీలికలు తీసుకువచ్చి స్వలాభం చూసుకున్నారని ఆయన విమర్శించారు. ఆమనగల్లు పట్టణంలోని శ్రీలక్ష్మి గార్డేన్స్‌లో శనివారం మాజీజడ్పీటీసీ అనురాధపత్యనాయక్, మండల పార్టీ అధ్యక్షుడు అర్జున్‌రావు, పట్టణ అధ్యక్షుడు పత్యనాయక్, పార్టీ శ్రేణులతో కలిసి విలేకరుల సమావేశంలో జైపాల్‌యాదవ్ మాట్లాడారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిపై జైపాల్‌యాదవ్ ఘాటుగా విమర్శలు చేశారు. రాజకీయ బిక్ష పెట్టిన కేసీఆర్, కేటీఆర్, బీఆర్ఎస్ పార్టీలపై కసిరెడ్డి నారాయణరెడ్డి అవివేకంతో విమర్శలు చేస్తున్నారని, రెండు పర్యాయాలు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించి రాజకీయ భిక్ష ప్రసాదించిన పార్టీని వెన్నుపోటు పొడిచి పార్టీ మారడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి కల్వకుర్తి ఎత్తిపోతల ద్వారా సాగునీరు, బీటీ రోడ్ల నిర్మాణాలు, విద్యా సంస్థలు, కరంటు సరఫరా, ప్రభుత్వ భవనాలు వంటి నిర్మాణాలకు వేల కోట్లు వెచ్చించామని ఆయన గుర్తు చేశారు. కాంగ్రేస్ పాలనలో హామీలు తప్ప అమలు కనిపించడంలేదని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వంలో ఆగిపోయిన అభివృద్ధి పనులను చిత్తశుద్ధి ఉంటే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో భూములు కొల్లగొట్టే దొంగల మూఠా తయారయిందని ఘాటుగా విమర్శించారు. కాంగ్రేస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీల స్కీంలు ఆవిరయిపోయాయని, హైడ్రా పేరుతో పేదల ఇళ్ళను కూలుస్తున్న కాంగ్రేస్ ప్రభుత్వానికి ఉసురు ముట్టి ప్రభుత్వం కూలిపోవడం ఖాయమని జ్యోసం చెప్పారు. ప్రతిపక్షాలపై ఆరోపణలు మాని ప్రజావసరాలను తీర్చాలని ఎమ్మెల్యేకు జైపాల్‌యాదవ్ హితవు పలికారు. కాంగ్రేస్‌పార్టీ రాజకీయాలనువ్యాపారంగా మారుస్తుందని, ప్రజలునిశ్చింతగా గమనిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రవేశపెట్టి 5 రిజ ర్వాయర్లతో 12.30 లక్షల ఎకరాలకు సాగు నీర ందించాలని సంకల్పించడన్నారు. అందుకు రూ. 35వేల కోట్లు ఖర్చు చేసి ప్రాజెక్టు నిర్మాణానికి శ్రీకారం చుట్టారని, ప్రస్తుతం అది మరో10వేల కోట్లు కటాయిస్తే ప్రాజెక్టు లక్ష్యం నెరవేరుతుందని జైపాల్‌యాదవ్ సూచించారు. కసిరెడ్డి నారాయణరెడ్డి తన స్వార్థం కోసమే బీఆర్ఎస్‌పార్టీపై విమర్శలు గుప్పిస్తున్నారన్నారు. బీఆర్ఎస్ నాయకులు సోనశ్రీనునాయక్, నిరంజన్‌గౌడ్, పంతునాయక్, ఎంగలి రఘు, వస్పుల సాయిలు, సురమళ్ళ సుభాష్, సైదులుగౌడ్, గుత్తి బాలస్వామి, రమేశ్‌నాయక్, గణేశ్‌నాయక్, కోటపెద్ద శ్రీను రమేశ్‌నాయక్, గన్యనాయక్ పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజలను నమ్మించి మోసం చేసిన రేవంత్ సర్కార్

కడ్తాల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పరమేష్, మాజీ జడ్పీటిసి దశరథ్‌నాయక్

కడ్తాల్, అక్టోబరు 19 ప్రభాతవార్త : రేవంత్ సర్కార్ తెలంగాణ ప్రజలను నమ్మించి నట్టేట ముంచిందని కడ్తాల్ బిఆర్ఎస్ మండల పార్టీ ఆరోపించింది. మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కంబాలపల్లి పరమేష్, మాజీ జడ్పీటిసి జర్పుల దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ ప్రెస్ మీట్‌లో నాయకులు రేవంత్ సర్కార్‌పై విరుచుకుపడ్డారు. ఎన్నికల ముందు అధికారంలోకి రావడం కోసం అమలుకాని హామీలను ప్రకటించి, తెలంగాణ ప్రజలను మోసం చేయాలని ఉద్దేశంతోనే మోసపూరిత రాజకీయాలకు తెరలేపి రేవంత్ అధికారంలోకి వచ్చారని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రైతుల నడ్డి విరిచే కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు. రేవంత్ సర్కార్ అధికారంలోకి వచ్చి దాదాపు సంవత్సరం గడుస్తున్న రైతుబంధు వేయకుండా ఆ పథకానికి మంగళం పాడే కార్యక్రమం చేస్తుందని మండిపడ్డారు. ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్ ఒక్క హామీని కూడా సరిగా నెరవేర్చలేదని అన్నారు. అనుభవం లేని గుంపు మేస్త్రీకి అధికారం ఇస్తే తెలంగాణ ప్రజలను ఆగమాగం చేస్తున్నారని మండిపడ్డారు. హామీలు అమలు చేయని రేవంత్ సర్కార్‌పై త్వరలోనే భారీ ఎత్తున ఉద్య మం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి దశరథ్ నాయక్, పిఎసిఎస్ ఛైర్మన్ వెంకటేష్, మాజీ వైస్ ఎంపిపి ఆనంద్, రైతుకో ఆర్డినేటర్ వీరయ్య, డైరెక్టర్ సేవ్యనాయక్,వెంకటేష్, మాజీ ఎంపిటిసిలు ప్రియా రమేష్, మంజుల చంద్రమౌళి, మాజీ సర్పంచ్‌లు లోకేష్ నాయక్, నరసింహగౌడ్, సులోచన సాయిలు, రైతు సమితి సభ్యులు నరసింహ, బాలకృష్ణ, గ్రామకమిటి అధ్యక్షులు రామకృష్ణ,పాండు, యాదయ్య, నాయకులు గంప శ్రీను, పంతులింగం, రమేష్, మహేష్, పొట్టి శ్రీను, పవన్ ,గోపాల్, లక్ష్మయ్య, నరేష్, యాదయ్య, శ్రీను, రాజు, కృష్ణ, లక్ష్మయ్య, నరసింహ, వినోద్, సాబేర్, మహేష్, శ్రీకాంత్, గోపాల్, కృష్ణ, మల్లేష్, రాజు, సైదులు, జగన్, సాయిలు, కుమార్, శంకర్, నాయకులు పాల్గొన్నారు.

విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కంబాల పరమేష్, మాజీ జడ్పీటిసి దశరథ్ నాయక్

ముదిరాజులను బీసీ-ఏ గ్రూపులో చేర్చాలి

సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణా ముదిరాజు సంఘం రాష్ట్ర అధ్యక్షులు

ముదిరాజు సంఘం రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్‌రావు

కొడంగల్,అక్టోబర్ 19 ప్రభాతవార్త : ముదిరాజులను బీసీ-డి నుంచి బీసీ-ఏ గ్రూపులోకి మార్చుతూ ఇచ్చిన జీఓ.15ను వెంటనే అమలు చేయాలని తెలంగాణాముదిరాజు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కే.జగన్మోహన్‌రావు డిమాండ్ చేశారు.శనివారం కొడంగల్ పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన ముదిరాజు సంఘం తాలూకా సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ముదిరాజులకు జరిగిన అన్యాయాన్ని దృష్టిలో పెట్టుకొని గత టీఆర్ఎస్ ప్రభుత్వం ముదిరాజులకు అన్ని రంగాల్ల అన్ని విధాల అన్యాయం చేసిందని,ఇందుకుగానుగతఎన్నికల్లో ఆ పార్టీకి ముదిరాజులు తగినగుణపాఠం చెప్పి కాంగ్రేస్ పార్టీని గెలిపించడం జరిగిందన్నారు. గత ఎన్నికలకు ముందు ముదిరాజుల డిమాండ్లను మెనిా ఫస్టోలో పెట్టి బీసీ-డీ గ్రూపు నుంచి బీసీ-ఏలోకి మార్చుతామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడం జరిగిందన్నారు.ప్రస్తుత కాంగ్రేస్ ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి ముదిరాజులను బీసీ-ఏ గ్రూపులోకి మార్చాలని కోరారు.అలాగే ముదిరాజులకు రూ.5వేల కోట్లతో ప్రత్యేక ఆర్థిక సంస్థ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ముదిరాజులకు మంత్రి పదివితో పాటు జనాభా ప్రాతి పదికన ఎమ్మెల్యే,ఎంపీ, ఎమ్మెల్సీ,చైర్మేన్ నామినేటెడ్ అధికార, అనధికార పదవులను ఇవా ్వలని కోరారు.చెరువు,కుంటలపై పూర్తి హక్కులను ముదిరాజులకు ఇవ్వడంతోపాటు ముదిరాజులపై దాడులు చేసినా చెరువు లలో చేపలను లూటీ చేసిన వారిపై పీడీ కేసులతో కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే ముదిరాజు మత్యకారులకు రూ.5వేల వృధ్యాప్య, వితంతు పెన్షన్‌లు ఇవ్వాలని,భీమా పథకాలను అమలు చేస్తు ముదిరాజ్‌ల కుటుంబాలకు పండ్లతోటలను పెంచుకోవడానికి 5ఎకరాల భూమిని ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.అనంతరం తెలంగాణా ముదిరాజు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా దౌల్తాబాద్ మండలానికి చెందన కూర వెంకటయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ముదిరాజు సంఘం నాయకులు కూర వెంకటయ్య,తలారీ శేఖర్‌లతో పాటు కొడంగల్, బొంరాస్‌పేట్, దౌల్తాబాద్ మండలాలకు చెందిన ముదిరాజులు పాల్గొన్నారు.

ఆసరా ఫించన్లు పెంచకపోతే కాంగ్రెస్ ప్రభుత్వంపై తాడోపేడో తేల్చుకుంటాం

నూతన అధ్యక్షుడికి నియమాక పత్రం అందజేస్తున్న దృశ్యం

యాచారం అక్టోబరు19,ప్రభాతవార్త : యాచారం మండల కేంద్రంలో గల వికలాంగుల భవనంలో విహెచ్‌పిఎస్ సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి అతిథిగా విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కాళ్ల జంగయ్య పాల్గొని మాట్లాడుతూ....ఆసరా ఫించన్లు పెంచుతామని హామి ఇచ్చి పది నెలలు గడుస్తున్నా నేటికి హామీ నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఏ ఆధరువు లేని వారికి ఎన్నికల ముందు ఫించన్లు పెంచుతామని ఓట్లు వేయించుకొని గద్దెన ఎక్కిన తర్వాత 44 లక్షల మంది ఆసరా ఫించన్ల దారులను మర్చిపోవడం దారుణమని తెలిపారు.ఫించన్లు పెంపు కోసం ఏ పార్టీ మాట్లాడకపోయినా 44 లక్షల మంది ఆసరా ఫించన్‌దారులకు అండగా మందకృష్ణ మాదిగ ఉండి పోరాటం చేస్తున్న ఏకైక వ్యక్తిని తెలిపారు.త్వరలో గ్రామ గ్రామాన వికలాంగులను వితంతులను వృద్ధులను ఏకం చేసి సిఎం రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడిస్తామని తెలిపారు.ఎన్నికల మేనిఫెస్టోలో వికలాంగులకు ఉచిత ప్రయాణం అన్ని చెప్పి మహిళలకు మాత్రమే ఉచిత ప్రయాణం చేసి కాలు లేని వారు కళ్లు లేని వారు మాట రాని వారికి ఉచిత ప్రయాణం చేయకపోతే వికలాంగుల మీద ఎంత చిన్నచూపు ఉందో అర్థమవుతుంది కాబట్టి ఇప్పటికైనా ఫించన్లు పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా నూతన కమిటిని ఏర్పాటు చేశారు.జిల్లా అధ్యక్షుడిగా కరంటోత్ శ్రీనివాస్,జిల్లా ఉపాధ్యక్షుడిగా మహమ్మద్ సలీం,కొండాపురం బాలరాజు,కందుకూరు రాజు,జిల్లా ప్రధానకార్యదర్శిలు యాచారం జంగయ్య ,మద్దెల బాలరాజ్,గువ్వల యాదయ్య,జిల్లా సహాయ కార్యదర్శిలు ముక్కెర పాండు,పల్స శంకర్,కేశంపేట్ మైసయ్య,బైకని సత్తయ్య,కడ్తాల్ వెంకటేష్,వడ్డెర వెంకటేష్,మాడ్గుల బిక్కు నాయక్, ఆకుల సంజీవ ,జిల్లా ప్రచార కార్యదర్శులు కందుకూరు నాగరాజు,చెరుకూరు భాను ప్రసాద్,పాల్గొన్నారు.

దేవతా విగ్రహాలపై దాడులకు నిరసనగా ధర్నా

ఘట్‌కేసర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న చంద్రశేఖర్ తదితరులు

ఘట్‌కేసర్, అక్టోబర్ 19, ప్రభాతవార్త: హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని విశ్వహిందూపరిషత్ ఉప్పల్ జిల్లా ఉపాధ్యక్షులు పసులాది చంద్రశేఖర్‌ముదిరాజ్ డిమాండ్ చేశారు. భాగ్యనగరంలో ముతా్యలమ్మ ఆలయంలో దేవత విగ్రహం మీద దాడి, తెలంగాణ వ్యాప్తంగా హిందూ ఆలయాలపై జరుగుతున్న వరసుదాడులకు నిరసనగా ఘట్‌కేసర్‌లో శనివారం మహాధర్నా నిర్వహించారు. విశ్వహిందూపరిషత్ ఉప్పల్ జిల్లా అధ్యక్షులు రమేశ్‌నాయుడు, ఉపాధ్యక్షులు పసులాది చంద్రశేఖర్ ఆధ ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో నిరసన ప్రదర్శన నిర్వహించి నినాదాలు చేస్తూ రహదారిపై ధర్నా చేశారు. హిందూ దేవత మూర్తులను ధ్వంసం చేయడం దారుణమని, ప్రభుత్వం నిందితులకు కఠిన శిక్షలు వేసేలా చర్యలు తీసుకొని తిరిగి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో భజరంగ్‌ధళ్ అధ్యక్షులు పెద్దబోయిన అరవింద్, ఉపాధ్యక్షులు మహేందర్, సంయోజక కార్యదర్శి శ్రీనివాస్‌చారీ, విహెచ్‌పీ సంయోజక్ సదానంద్, ఉపాధ్యక్షులు నరసింహరెడ్డి, గణేశ్, గోరక్షక్ అధ్యక్షులు చంద్రశేఖర్‌గౌడ్, కార్యకర్తలు ఉదయ్‌చ శ్రావణ్, దీపక్, అభినవ్, విజయ్, నరేశ్, రామ్‌రతన్, కృష్ణ, రాహుల్, శివ, నరసింహ, మధు, పవన్, శ్రీరాములు, రాజేశ్, లంబ శ్రీనివాస్, అశోక్, ప్రవీణ్, విజయ్, వేముల జనార్దన్, శివ, జోష్ణ, బంటి తదితరులు పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

కొండపాక, అక్టోబర్ 19, ప్రభాతవార్త సిఎం సహాయనిధి నిరుపేదలకు వరంలాంటిదని మాజీ ఈజిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు కోల సద్గుణ అన్నారు. శనివారం కుకునూరుపల్లి మండల పరిధిలోని బోబ్బాయిపల్లి, రామునిపల్లి, కుకునూరుపల్లి గ్రామాల్లోని లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను రెడ్డమైన కొండయ్య, రెడ్డమైన రామయ్య, ప్రభాకర్, ఎం. మహిపాల్, బి. మల్లేశంలకు అందించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ నిరుపేదలను అదుకోవడానికి ప్రతి ప్రభుత్వ ం సిఎంఆర్ఎఫ్ ద్వారా అదుకుంటుందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొల శ్రీనివాస్, కొల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు క్రాప్‌లోన్ ఇవ్వకుండా రైతును తోసివేసినకోట్‌పల్లి యూనియన్ బ్యాంకు మేనేజర్

కోట్‌పల్లి,అక్టోబరు 19 ప్రభాతవార్త : కోట్‌పల్లి మండల పరిధిలోని కరింపూర్ గ్రామానికి చెందిన సుందరి బందయ్య తండ్రి సాయన్న రైతు శనివారం నాడు కోట్‌పల్లి యూనియన్ బ్యాంకులో క్రాప్‌లోన్ రూ,2,20000,అమౌంట్ కట్టడం జరిగిందని మేము కట్టిన అమౌంట్ దాని కంటే రూ,20000, తక్కువ రాయడం జరిగిందని ఇలా ఎందుకు రాసినావు అని బ్యాంకు మేనేజర్‌కు అడగడానికి వెళ్తే నువ్వు ఎవ్వరికి చెప్పుకుంటావో చెప్పుకో కలెక్టర్ చెప్పుతావో చెప్పుకో అని పాసుబుక్‌లు విసిరి వేయడం జరిగిందని రైతు బందయ్య మీడియా ముందకు వచ్చి అవేదన వ్యక్తం చేశారు.నా బార్యకు కుడా క్రాప్‌లోన్ రూ ,2,21900లు కడితేరూ,160000,వేలు రాయడం జరిగిందని అన్నారు. నాకు పక్షవాతం వచ్చిందని నేను కష్టం చేసే పరిస్థితి కుడా లేదని క్రాప్‌లోన్ కోసం అప్పుచేసి కడితే ఇలా తక్కువ అమౌంట్ రాస్తే నేను ఎలా బత కాలి అని తీవ్రంగా అవేదన వ్యక్తం చేశారు. గతంలో కుడా డ్వాక్రా మహిళ సంఘాల మహిళలు కుడా బ్యాంకుకు వెళ్తే బ్యాంకు మేనేజర్ ఇష్టానుసారంగా వ్యవరించడం జరిగిందని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి నాకు న్యాయం చేయాలని రైతు కోరుతున్నారు.

మాలల చైతన్య సభను విజయవంతం చేయాలి

-మాల మహానాడు జిల్లా అధ్యక్షులు వెంకటేశం

కొడంగల్,అక్టోబర్ 19ప్రభాతవార్త : ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అద్వర్యంలో నిర్వహిస్తున్న మాలల చైతన్య సభను విజయవంతం చేయాలని మాల మహానాడు వికారాబాద్ జిల్లా అద్యక్షులు ఎం. వెంకటేశం పిలుపునిచ్చారు.శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాటసమితి అద్వర్యంలో అక్టోబర్14న మాలల చైతన్య బస్సు యాత్ర హైద్రాబాద్ నుంచి నల్గొండ, ఖమ్మం, వరంగల్,కరీంనగర్, ఆదిలాబాద్, నిజామా బాద్,సంగారెడ్డి జిల్లాల మీదుగా మహబుబ్‌నగర్ జిల్లా కేంద్రానికి ఈనెల 22న చేరుకుంటుందన్నారు.ఎస్సీ వర్గీకరణ వ ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర చైర్మేన్ జి.చెన్నయ్య, కోచైర్మేన్‌లుఎత్తవుకేశవులు,చెరుకు ర